శ్రీమతే రామానుజాయ నమః

శ్రీమద్వరవరమునయే నమః

శ్రీమదయోధ్యాపురీశ - శ్రీబాలరామస్తవః

'పండితరత్న', డా॥ ఉ. వే. శ్రీమాన్ ఈయుణ్ణి అళగ

శింగరాచార్యస్వామి

శ్రీమదయోధ్యాపురీశ - శ్రీబాలరామస్తవః

రచన : 'పండితరత్న' డా|| ఉ. వే. శ్రీమాన్ ఈయుణ్ణి అழగ శింగరాచార్యులు.

ప్రతులు : 800

ముద్రణ : 2025

ముఖచిత్రం : బాల రాముడు, అయోధ్య

ఈ గ్రంథము మహారాజ శ్రీమాన్ పేరిచర్ల కృష్ణమూర్తిరాజుగారు, వారి ధర్మపత్ని శ్రీమతి లక్ష్మీయతిరాజవల్లిగారు, భక్తిపూర్వకంగా సమర్పించిన పవిత్రద్రవ్యంతో వారి పెద్దకుమారుడు చి. శ్రీ కృష్ణ రోహిత్ వర్మ మరియు చి. ల. సౌ సాహితిల కళ్యాణమహోత్సవసందర్భ శుభచిహ్నికగా ముద్రించబడినది.

శ్రీమతే రామానుజాయ నమః

ముందుమాట

★★★★★★

గతసంవత్సరం, అయోధ్యలో బాలరాముని అర్చామూర్తి ప్రతిష్ఠామహోత్సవం జరిగే సందర్భంలో, ఆ స్వామిని గురించి ఏదైనా విజ్ఞాపనను చేయాలని అనిపించి చేసిన ప్రయత్నానికి రూపమే ఈ చిరుగ్రంథం. ఇది, ఇప్పుడు ఆ శ్రీరామచంద్రుని అనుగ్రహంచేత, ఆచార్యకటాక్షంవల్ల ముద్రణను నోచుకుంటున్నది. సాదరంగా ఆస్తికసన్నిధిలో దీనిని సమర్పిస్తున్నాను. ఇందులోని గుణదోషాలను సహృదయ పాఠకులు నిర్ణయిస్తారు.

ఈ గ్రంథముద్రణ కైంకర్యాన్ని మహారాజ శ్రీమాన్ పేరిచర్ల కృష్ణమూర్తిరాజుగారు, వారి ధర్మపత్ని శ్రీమతి లక్ష్మీయతిరాజవల్లి–గారు, తమ పెద్దకుమారుని కళ్యాణమహోత్సవసందర్భ శుభచిహ్నికగా, తమ పవిత్రద్రవ్యాన్ని భక్తిపూర్వకంగా సమర్పిస్తూ, చేస్తున్నారు వారికి నా హృదయపూర్వక మంగళాశాసనాలను తెలుపుతూ, వివాహాన్ని చేసుకొనే యువదంపతులయిన వరుడు. చి. శ్రీ కృష్ణ రోహిత్ వర్మ మరియు వధువు చి. ల. సౌ సాహితి లని ఆశీర్వదిస్తూ, వారికి దివ్యదంపతుల కరుణాకటాక్షాలు నిండుగా, మెండుగా ఉండాలని కోరుకుంటున్నాను. స్వస్తి.

శింగరాచార్యులు.

★★★★★★★

శ్రీబాలరామస్తవః

1. సత్యోక్తే మధురాకృతిః శ్రితజనత్రాణవ్రతీ రాఘవో
రూపౌదార్యముఖోత్తమైః గుణగణైః సర్వాశయాకర్షకః,
మర్యాదాపురుషోత్తమో విజయతాం శ్రీమానయోధ్యావిభుః
ధర్మో విగ్రహవాంశ్చ లక్ష్మణహనూమత్భూసుతాసేవితః.

సత్యవచనానికి మధురమైన ఆకారం, ఆశ్రితులను రక్షించడం అనే అద్వితీయమైన వ్రతాన్ని కలిగినవాడు, సౌందర్యం ఔదార్యం మొదలైన ఉత్తమగుణాలతో అందరి హృదయాలను ఆకర్షించేవాడు, మర్యాదాపురుషోత్తముడు, మూర్తీభవించిన ధర్మం శ్రీసీతాలక్ష్మణహనుమత్సమేతుడైన అయోధ్యానగరప్రభువు అయిన శ్రీరామచంద్రుడు సర్వోత్కర్షతో ప్రకాశించాలి.

2. రామో రామాలయః శ్రీరఘువరచరితం చాస్మదన్యూనశక్తిః
నిత్యం సేవధ్వమార్యాః ప్రణిహిత మనసా శ్రేయసే భూయసే నః,
రామాద్విందేత మోదం, రఘువరచరితాత్ జాయతే లక్ష్యసంవిత్,
సిద్ధ్యేత్ రామాలయాన్నో నిరుపమహృదయోద్దీప్తి రవ్యాహతా చ.

శ్రీరాముడు రామాలయం, శ్రీరామాయణం అనే ఈ మూడు మన గొప్ప శక్తి. ఆర్యులారా! వీనిని గొప్ప శ్రేయస్సును పొందడం కోసం శ్రద్ధగా సేవించండి. శ్రీరాముని వల్ల ఆనందం కలుగుతుంది. శ్రీరామాయణం వల్ల జీవితలక్ష్యజ్ఞానం కలుగుతుంది. రామాలయం వల్ల నిరంతరమైన హృదయ వికాసం కలుగుతుంది.

3. సా ఽ యోధ్యాఖ్యపురీ, తథా భగవతః శ్రీరామచంద్రప్రభోః
సా మూర్తిః నయనప్రమోదజననీ తన్మందిరం సుందరమ్,
ఏవం తస్య విభాతు నో నయనయో రగ్రే ప్రతిష్ఠోత్సవో
దివ్యో యః క్రియతేఽ ధునా సుమహతోత్సాహేన మోదేన చ.

ఆ అయోధ్యానగరం, ఆ విధంగానే, కన్నులకు ఆనందాన్ని కలిగించే శ్రీరామచంద్రభగవానుని ఆ విగ్రహం, ఆ అందమైన మందిరం, ఇప్పుడు ఎంతో ఉత్సాహంతో, ఆనందంతో చేయబడే శ్రీరామచంద్రమూర్తివిగ్రహప్రతిష్ఠాకార్యక్రమం అంతా కూడా మన కంటి ముందు సాక్షాత్కరించాలి.

4. యన్నామస్మరణాత్ సమస్తదురితం యాత్యాశు నాశం క్షణాత్
యస్యాఖ్యాన మమేయవైభవతయా సర్వత్ర జేగీయతే,
రూపం యస్య జితేంద్రియైరపి ముదా సంధార్యతే ప్రీతితః
శ్రీరామోఽయ ముపైతు మే హృది పదం శ్రీమానయోధ్యాప్రభుః.

ఏ శ్రీరాముని నామస్మరణవల్ల సకలపాపాలు వెంటనే నశిస్తాయో, ఏ శ్రీరాముని చరిత్ర గొప్ప వైభవాన్ని కలిగినది కావడంవల్ల అంతటా కీర్తింపబడుతున్నదో, ఏ శ్రీరాముని రూపం జితేంద్రియులైన యోగులచేకూడా భక్తితో ఎల్లప్పుడూ తమ మనసులో నిలుపుకొనబడుతున్నదో, అటువంటి అయోధ్యానగర ప్రభువైన శ్రీరాముడు నా హృదయంలో స్థానాన్ని పొందినవాడు కావాలి.

5. రూపం యత్ సుమహత్ చతుర్భుజతయా మండోదరీదర్శితం
రూపం చాపి హనూమతే ప్రథమతో రామేణ సందర్శితమ్,
తద్రూపం సకలాశ్రితాక్షిసులభం విద్యోతతే హి స్ఫుటం
సౌందర్యేణ వికాసయన్ దశదిశో ఽ యోధ్యానగర్యా మహో!

చతుర్భుజత్వాన్ని కలిగి ఉన్నదానివల్ల చాలా గొప్పది అయిన ఏ శ్రీరాముని రూపాన్ని పూర్వం మండోదరి దర్శించిందో, ఏ రూపాన్ని మొట్టమొదటగా శ్రీరాముడు హనుమంతునకు దర్శింపజేశాడో, శ్రీరామచంద్రుని ఆ చతుర్భుజరూపం ఇప్పుడు భక్తులందరి నేత్రాలకు సులభంగా దర్శించడానికి వీలైనదై, తన సౌందర్యంతో పది దిక్కులను ప్రకాశింప చేస్తూ, అయోధ్యా నగరంలో స్పష్టంగా ప్రకాశిస్తున్నది.

6. శక్తః శేషో ఽ పి న స్యాత్ దశశతవదనో వైభవం తే ప్రగాతుం
స్యాదింద్ర శ్చాపి శక్తో దశశతనయనో వీక్షితుం పూర్ణతః త్వామ్,
సర్వజ్ఞోఽపీహ న త్వం ప్రభవసి గదితుం త్వాం,తతోఽల్పోఽస్మి కుత్ర?
శ్రీమన్! శ్రీబాలరామానుపమసుభగతాకర్షితాశేషచిత్త!

శ్రీమన్ బాలరామ! సాటి లేని సౌందర్యంతో అందరి హృదయాలను ఆకర్షించే స్వామీ! వేయి నోళ్ళను కలిగిన ఆదిశేషుడు కూడా నీ వైభవాన్ని స్తుతించడంలో సమర్థుడు కాడు వేయి కన్నులను కలిగిన ఇంద్రుడుకూడా నీ వైభవాన్ని దర్శించడంలో సమర్థుడు కాడు. సర్వజ్ఞుడవైన నీవు కూడా నిన్నుగూర్చి పలకడంలో

సమర్థుడవు కావు. అందువల్ల అల్పుడనైన నేను ఇక ఎక్కడ? ఏ విధంగా నిన్ను స్తుతించగలను?

7. ఏవం చేత్త్వం కిమర్థం ప్రలపసి బహుధా మూఢ! ఇత్యత్ర పృష్టే,,
కిం కుర్యాం? బాలరామానుపమగుణగణాః మే మనో మోహయంతః,
మౌనం విచ్ఛేదయంతో. మమ పరవశతాం ప్రాపయంత శ్చ నిత్యం
వాచాలత్వం చ, తస్మాదిహ భవతి న మే స్వల్పదోషో ఽ పి కశ్చిత్.

ఆ విధంగా అయితే, ఓ మూఢుడా! ఎందుకు నీవు ఈ విధంగా అనేక విధాలుగా పలవరిస్తున్నావు? అని అడిగితే, నేనేమి చేయను? బాల రాముని సాటి లేని గుణగణాలు నన్ను మోహాన్ని పొందిస్తున్నాయి. నా మౌనాన్ని ఛేదిస్తున్నాయి. నాకు పారావశ్యాన్ని కలిగిస్తున్నాయి. నన్ను వాచాలుని చేస్తున్నాయి. అందువల్ల, ఈ విషయంలో నా దోషం కొంచెం కూడా ఏదీ లేదు.

8. శత్రోఃప్రఖ్యాతవీర్యం శుభకరసుగుణైఃరంజనీయస్వరూపం
త్వాం దృష్ట్వా రావణఃసంస్తుతి మవశతయా తే ఽ కరోత్తామసో ఽపి,
స్తోతుం తత్తాదృశం త్వాం రఘువర! వచసా కో ఽ హ మల్పశ్చ బుద్ధ్యా
హీనేష్వత్యంతహీన స్తత ఇహ తు మయా నాథ! మౌనేన భావ్యమ్.

శత్రుగోష్ఠిలోకూడా ప్రసిద్ధమైన వీర్యగుణాన్ని కలవాడవు, మంగళకరమైన సుగుణాలతో శత్రువులను కూడా రంజింపచేసేవాడవు అయిన నిన్ను చూసి తామసుడైన రావణుడుకూడా పరవశుడై నిన్ను స్తుతించాడు. అటువంటి నిన్ను

స్తుతించడానికి చాలా అల్పమైన వాక్కును కలవాడను, చాలా అల్పమైన బుద్ధిని కలవాడను, అయిన నేను ఎంతటివాడను? నేను నిన్ను స్తుతించే విషయంలో మౌనంగా ఉండడమే యుక్తం.

9. ఆశా యా మహతీహ భారతజనస్వాంతేష్వపూర్ణా స్థితా
సా ఽ యోధ్యాపురి రామమందిరమహాసంప్రోక్షణాత్ పూర్యతే,
తద్దివ్యోత్సవవైభవామృతరసః సానంద మాపీయతాం
సర్వైః స్వేక్షణయుగ్మరూపచషకైః భక్తైః రఘూణాం పతేః.

చిరకాలంగా భారతదేశంలోని జనుల హృదయాలలో ఏ గొప్ప ఆశ అసంపూర్ణంగా నిలచిపోయిందో, ఆ ఆశ అయోధ్యానగరంలో జరిగే రామమందిర మహాసంప్రోక్షణవల్ల పరిపూర్ణం అవుతున్నది. ఆ దివ్యోత్సవవైభవం అనే అమృతరసాన్ని శ్రీరామచంద్ర భక్తులందరూ తమ రెండు నేత్రాలు అనే పాత్రలతో ఆనందంగా ఆస్వాదింతురుగాక.

10. త్రేతాయాం రఘునాయకస్య సమభూత్ పట్టాభిషేకోత్సవో
య, స్తం సేవితు మక్షిభిః న సుశకో హ్యస్మాద్భశాం సాంప్రతమ్,
కింత్వద్య క్రియమాణబాలరఘురాణ్మూర్తిప్రతిష్ఠోత్సవో
భవ్యః సర్వజనాక్షిసాక్షికతయా ఽ యోధ్యాపురి ప్రేక్ష్యతే.

పూర్వం త్రేతాయుగంలో శ్రీరామచంద్రుని పట్టాభిషేకం జరిగింది. ఆ మహోత్సవాన్ని ఇప్పుడు మనవంటివారం నేత్రాలతో దర్శించడానికి సాధ్యం కాదు. కానీ, ఇప్పుడు చాలా అందంగా

అయోధ్యానగరంలో నిర్వహింపబడే బాలరాముని విగ్రహ ప్రతిష్ఠాకార్యక్రమం అందరూ సేవించేటట్లుగా జరుగుతున్నది.

11. సా ఽ యోధ్యా రఘురామ! తే పదసరోజద్వంద్వముద్రాంకితా
పూతా ఽ ద్యేహ కలౌ యుగే ఽపి సులభా మాదృగ్జనానాం ప్రభో!
ఆశ్చర్యం న హి తత్ర కించిదపి, య త్తే బాలభావాంచితా
మూర్తి శ్చాపి విరాజతే ఽ త్ర సులభా స స్యాన్మహావిస్మయః.

ప్రభూ! రఘురామా! నీ పాద పద్మాల ముద్రలచే అంకితమై, పవిత్రమైన అయోధ్యా నగరం ఈనాటికీ ఈ కలియుగంలో మా వంటివారికి సులభంగా ఉన్నది అంటే, ఈ విషయంలో ఆశ్చర్యం ఏమీ లేదు. కానీ, బాలుని రూపంలో ఉండే నీ దివ్యమూర్తి ఈనాడు కూడా మావంటివారికి సులభమైనదై, ప్రకాశిస్తున్నది – అనే విషయమే చాలా ఆశ్చర్యం కలిగిస్తున్నది.

12. అద్యాస్మిన్ రఘునాయకస్య శుభదే మూర్తి ప్రతిష్ఠోత్సవే
సర్వే దేవగణాః ప్రసూన వితతిం వ్యోమ్నః ప్రవర్షంత్యహో!
సూక్తం పౌరుషనామకం ద్విజవరాః సప్తర్షయః సుస్వరం
సుశ్రావం చ పఠంతి, దేవ వనితాః నృత్యంతి గాయంతి చ!.

ఈనాడు జరిగే మంగళకరమైన బాలరాముని విగ్రహ ప్రతిష్ఠామహోత్సవంలో దేవగణం అంతా ఆకాశంనుండి పుష్పవృష్టిని కురిపిస్తున్నది. ఆహా! బ్రాహ్మణ శ్రేష్ఠులు, సప్తర్షులు

సుస్వరంతో వినసొంపుగా పురుష సూక్తాన్ని పఠిస్తున్నారు. దేవ వనితలు గానం చేస్తున్నారు, నృత్యం చేస్తున్నారు కూడా.

13. బ్రహ్మా వేద చతుష్టయస్య కురుతే పారాయణం భక్తితః
రుద్రోయం శుభరామతారకమనుం చామ్రేడయత్యాదరాత్,
ఇంద్రశ్చానతశీర్షకో సహ దిశా పాలైః సమాయాత్యహో!
లోక క్షేమకరం మహామహ మముం స్తోతుం కథం శక్నుమః?

బ్రహ్మ నాలుగు వేదాల పారాయణాన్ని భక్తితో చేస్తున్నాడు. ఈ రుద్రుడుకూడా మంగళకరమైన రామ తారక మంత్రాన్ని జపిస్తున్నాడు. ఇంద్రుడు కూడా తలవంచి నమస్కరిస్తూ దిక్పాలకులతోపాటు వస్తున్నాడు. లోకానికి క్షేమాన్ని కలిగించి ఈ మహోత్సవాన్ని ఏ విధంగా వర్ణించగలం?

14. యాఽ ద్య ప్రాణప్రతిష్ఠా ద్యుమణికులమణేః బాలమూర్తేః ప్రవృత్తా
సేయం స్యాత్ భారతీయక్షితిసువిదితసత్సంప్రదాయప్రతిష్ఠా,
సేయం స్యాత్ సజ్జనాళీహృదయగతసదాశాప్రపూర్తిప్రతిష్ఠా.
సేయం స్యాత్ సర్వలోకప్రియహితకరిణీసంస్కృతేః శ్చ ప్రతిష్ఠా.

ఈనాడు సూర్యవంశానికి మణివంటివాడైన శ్రీరామచంద్రుని బాలమూర్తిప్రతిష్ఠ ఏదైతే చేయబడిందో, అది, లోకంలో ప్రసిద్ధమైన భారతీయసత్సంప్రదాయానికి జరిగిన ప్రతిష్ఠ. సజ్జనుల హృదయాలలో చిరకాలంగా ఉండే ఒక గొప్ప ఆశాపూర్తికి

జరిగిన ప్రతిష్ఠ. సమస్తలోకానికి ప్రియాన్ని, హితాన్ని కలిగించే సంస్కృతికి జరిగిన ప్రతిష్ఠ.

15. యాఽ ద్య ప్రాణప్రతిష్ఠా ద్యుమణికులమణేః బాలమూర్తేః ప్రవృత్తా
సా ధర్మస్య ప్రతిష్ఠా జగతి జనసుహృద్భావపూర్తేః ప్రతిష్ఠా,
విశ్వశ్రేయఃప్రదాయ్యాగమవిహితసదాచారధారాప్రతిష్ఠా.
శాంతిక్షాంతిప్రతిష్ఠా ఽ పి చ సుజనసమీహాసమాప్తిప్రతిష్ఠా

ఈనాడు సూర్యవంశానికి మణిపంటివాడైన శ్రీరామచంద్రుని బాలమూర్తిప్రతిష్ఠ ఏదైతే చేయబడిందో, అది, ధర్మానికి ప్రతిష్ట లోకంలో ఉండే జుల మధ్య సుహృద్భావం కలిగి, అది పూర్తి కావడానికి జరిగిన ప్రతిష్ఠ, లోకానికి అంతటికి శ్రేయస్సును కలిగించే వేదంచేత విధింపబడిన సదాచారానికి జరిగిన ప్రతిష్ఠ. శాంతికి, సహనానికి జరిగిన ప్రతిష్ఠ. మహానుభావుల ఆశాపూర్తికి జరిగిన ప్రతిష్ఠ.

16. సౌందర్యం కిము వర్ణయామి సుమహత్ శ్రీబాలరామప్రభోఃʔ
ఔన్నత్యం కిము వర్ణయామి చ తదీయాగారభవ్యాకృతేఃʔ
సౌభాగ్యం కిము వర్ణయామి మహతాం తేషా మయోధ్యాపురే
యే శ్రీబాలరఘూత్తమస్య దదృశుః ప్రాణప్రతిష్ఠోత్సవమ్ʔ

అయోధ్యానగరంలోని శ్రీబాలరామప్రభువుయొక్క గొప్ప సౌందర్యాన్ని వర్ణించనా? లేక, ఆ బాలరాముని అందమైన ఆలయాకారంలో ఉండే ఔన్నత్యాన్ని వర్ణించనా? లేక,

అయోధ్యానగరంలో జరిగిన శ్రీబాలరామప్రభువు విగ్రహ ప్రతిష్ఠామహోత్సవాన్ని దర్శించిన మహనీయుల అదృష్టాన్ని వర్ణించనా?

17. మాధుర్యం రామనామ్నః కథమివ విశదీకర్తు మర్హో ఽ హ మల్పో
పీయూషాత్ పుష్పసారాదపి మధురతరం శర్కరాయాః, తథా యత్,
పుండ్రేక్షో శ్చాపి సారాత్ ఖలు మధురతరం నిత్యనవ్యం చ, వాచా
వక్తుంజ్ఞాతుం చ బుద్ధ్యా న సుశక మిహ యత్స్యాత్ పరబ్రహ్మణోఽపి.

ఏ రామనామమాధుర్యం అమృతం కంటే, తేనె కంటే, చక్కెర కంటే మిక్కిలి మధురంగా ఉంటుందో, ఆ విధంగానే, నామాల చెరకు సారం కంటే మధురంగా ఉంటుందో, ఎల్లప్పుడూ నిత్య నూతనంగా ఉంటుందో, చివరకు పరమాత్మకు కూడా వాక్కుతో, మనస్సుతో చెప్పడానికి తెలియడానికి సాధ్యం కానిదై ఉంటుందో, అటువంటి రామనామమాధుర్యాన్నిగూర్చి అల్ప బుద్ధిని అయిన నేను ఏ విధంగా చెప్పగలను?

18. సౌశీల్యం శరణాగతావనమహాదీక్షా చ సత్యవ్రతం
పిత్రోక్తేః పరిపాలనం చ మహతా మాజ్ఞాశిరోధారణమ్,
దివ్యామోఘశరప్రయోగ కుశలత్వం చైకపత్నీవ్రతం
హే శ్రీరామ విభాతి సర్వమపి తేనందావహం చాద్భుతమ్.

శ్రీరామా! ఈ సౌశీల్యగుణం, శరణాగత రక్షణ దీక్ష, సత్యవ్రతం, తండ్రి మాట ప్రకారం నడుచుకోవడం, పెద్దల ఆజ్ఞను

శిరసా వహించడం దివ్యమైన, అమోఘమైన బాణాన్ని ప్రయోగించగలగడం, ఏకపత్నీవ్రతం, అనే ఇవి అన్నీ కూడా చాలా ఆనందాన్ని కలిగించేవి, అద్భుతమైనవిగా ప్రకాశిస్తున్నాయి.

19. కాంతిః నేత్రసరోరుహద్వయగతా తే బాలరామ! ప్రభో!
భక్తానాం వివశీకరోతి హృదయాణ్యావర్జయంతీ సదా,
త్వన్మందస్మితకౌముదీ వితనుతే సత్త్వ ప్రవృద్ధిం పరామ్
ఆనందం పరమం చ సంజనయతి స్వచ్ఛప్రభాభాసురా.

ప్రభూ! బాలరామా! పద్మాలవంటి నీ రెండు నేత్రాలలో ఉండే కాంతి భక్తుల హృదయాలను ఆకట్టుకుంటూ, సదా వివశం చేస్తున్నది. స్వచ్ఛమైన కాంతితో గొప్పగా ప్రకాశించే నీ మందహాసం అనే వెన్నెల కాంతి గొప్ప సత్వగుణాన్ని అభివృద్ధి చేస్తున్నది. గొప్ప ఆనందాన్ని కలిగిస్తున్నది.

20. ధర్మో యత్ర జయోత్ర జాయత ఇతీయం సూక్తి రవ్యాహతా
తత్రోదారణం భవేత్ ఖలు మహత్ శ్రీబాలరామోత్సవః,
ధర్మో విగ్రహవా నధర్మ విరతిం ధన్వీ కరోతీతి సా
శ్రీమద్దేశికసూక్తి రేవ పరమా ప్రామాణికీ వాగిహ.

ధర్మం ఎక్కడ ఉంటుందో అక్కడ జయం కలుగుతుంది –అనే సూక్తి ఏ మాత్రం అబద్ధం కాదు. ఆ విషయానికి ఇప్పుడు జరిగే శ్రీబాలరాముని ఉత్సవమే ఉదాహరణం. మూర్తీభవించిన ధర్మం, ధనుస్సును ధరించినవాడు అయిన శ్రీరాముడు అధర్మాన్ని

అరికడతాడు – అని శ్రీవేదాంతదేశికులు దశావతారస్తోత్రంలో అనుగ్రహించిన సూక్తియే ఈ విషయంలో ప్రామాణికమైన వచనం.

21. సర్వం రామమయం జగత్ పరిణతం పూర్వం, యదా తత్ప్రభుః
రాజ్యం శాసితవాన్ మనాంసి సుగుణైః ముష్ణన్ ప్రజానాం భువి,
అద్యాపి ప్రతిభాతి రామమయమేవైతత్ జగత్ మోహితం
సర్వం చాద్భుతబాలరామమహనీయాకారసౌందర్యతః.

పూర్వం త్రేతాయుగంలో శ్రీరామచంద్రుడు తన సుగుణాలతో లోకంలో ఉండే జనుల హృదయాలను దోచుకుంటూ రాజ్యాన్ని పాలించినప్పుడు, లోకమంతా రామమయం అయినది. ఇప్పుడు కూడా ఆ విధంగానే, అద్భుతమైన, బాలరాముని గొప్పదైన ఆకారంలో ఉండే సౌందర్యంచేత మోహాన్ని పొందిన లోకం అంతా కూడా రామమయంగానే భాసిస్తున్నది.

22. సర్వేషామపి మానసాన్యవశతో విందంతి రామే లయం
సర్వేషామపి వాక్ప్రవృత్తి రవశా రామే లయం గచ్ఛతి,
సర్వేషామపి చక్షురింద్రియతతిః రామే లయం విందతి
శ్రీరామప్రభుబాలరూపసుభగత్వే దృష్టమాత్రే సతి.

శ్రీరామచంద్రుని బాలమూర్తిలోని అందాన్ని చూడగానే అందరి మనసులు తమ వశాన్ని కోల్పోయినందున రామునిలో లయాన్ని పొందుతున్నవి. అందరి వాక్కులు తమ వశాన్ని కోల్పోయినందున రామునిలో లయాన్ని పొందుతున్నవి. అందరి

నేత్రేంద్రియ సమూహం కూడా రాముని లో లయాన్ని పొందుతున్నవి.

23. రూపౌదార్యగుణైః మనోనయనహృత్ పుంసాం ప్రభూ రాఘవో
భాతీత్యుక్తి రిహాస్తి రామచరితే వాల్మీకినా నిర్మితే,
తత్సర్వం ప్రతిభాతి నో ఽ క్షపథిషు శ్రీమత్యయోధ్యాపురి
భ్రాజద్బాలరఘూత్తమోత్తమపవిత్రాకారసందర్శనే.

"రూపౌదార్యగుణైః పుంసాం దృష్టిచిత్తాపహారిణమ్" (శ్రీరాములు తన రూపంలో భాసించే గొప్పవైన గుణాలతో చూచేవారి దృష్టిని, మనస్సును అపహరిస్తాడు) అని అంటూ వాల్మీకిమహర్షి రచించిన శ్రీరామాయణంలో శ్రీరాముని సౌందర్యాన్ని వర్ణించే ఒక సూక్తి ఉన్నది. అది అంతా కూడా ఇప్పుడు అయోధ్యానగరంలో ప్రకాశించే బాలరాముని ఉత్తమమైన, పవిత్రమైన ఆకారాన్ని దర్శించగానే మన ఇంద్రియాలకు గోచరం అవుతున్నది.

24. సర్వే భూతలవాసినః సుకృతినః సాక్షాత్ పరోక్షేణ వా
రామస్యేదృశ బాలరూప మమృతౌపమ్యం సమాలోక్య తే,
మంత్రేణాప్రతిమప్రభావమహితేనాకృష్టచిత్తా ఇవ
శ్రీరామేతి మనుం నిధాయ హృదయే వాచా తమాహుః స్ఫుటమ్..

శ్రీరామచంద్రా! ఈ భూమిలో నివసించడం అనే అదృష్టాన్ని చేసుకొన్న జనులు అందరూ కూడా సాక్షాత్తుగా కానీ, పరోక్షంగా

కానీ, అమృతంతో సమానమైన నీ బాలరూపాన్ని దర్శించి, సాటి లేని మంత్రప్రభావంచేత వశీకరించుకోబడిన మనసులను కలిగినవారివలె, ఆదరంగా శ్రీరామ అనే మంత్రాన్ని ఎల్లప్పుడూ తమ మనసులో పెట్టుకొని, దానిని నోటితో పలుకుతున్నారు.

25. దీపాళీ ప్రమదాకృతిః భువి జనస్యాంతేషు నేత్రేష్వపి
శ్రీరామాద్య విభాతి తే ప్రవిలసద్బాలాకృతేః దర్శనాత్,
త్వద్భవ్యానుష్ఠితిసంప్రకాశితసదాచారావలంబాత్ పునః
త్రేతాధర్మమయః ప్రదీప ఇహ విభ్రాజేత చిత్తేషు నః.

శ్రీరామ సాటి లేకుండా ప్రకాశించే నీ బాలరూపాన్ని ఈనాడు దర్శించడంవల్ల ఈ భూమిలో ఉండే జనుల హృదయాలలో, నేత్రాలలో ఆనందదీపావళి ప్రకాశిస్తున్నది.. నీ మంగళకరమైన ఆచరణలవల్ల చక్కగా ప్రకాశింప జేయబడిన సదాచారాలను అవలంబించడంచేత మళ్లీ తిరిగి త్రేతాయుగ ధర్మరూపమైన దీపం మా అందరి మనసులలో ప్రకాశించాలి.

26. శ్రీమద్బాలరఘూత్తమాకృతివరే ఽ యోధ్యాపురి స్థాపితే
పశ్యామో వరపాండురంగశుభదాకారం తథా రంగిణమ్,
శ్రీమద్వేంకటనాయకం చ బదరీశశ్రీజగన్నాయకౌ
సర్వప్రాంతజనైక్యభావలహరీం పశ్యేమ చావ్యాహతమ్.

అయోధ్యానగరంలో ప్రతిష్ఠ చేయబడిన శ్రీబాలరాముని దివ్యరూపంలో మనం పశ్చిమ దిక్కులోని పండరీపురంలోని

పాండురంగస్వామి శుభకరమైన రూపాన్ని దర్శిద్దాం. దక్షిణ దిక్కులో ఉండే శ్రీరంగనాథుని దర్శిద్దాం. తిరుమలలోని శ్రీవేంకటేశ్వరుని దర్శిద్దాం. ఉత్తర దిశలోని బదరీనారాయణ స్వామిని, తూర్పు దిక్కు లోని జగన్నాథుని దర్శిద్దాం. అన్ని ప్రాంతాలలో ఉండే జనుల మధ్య ఉండే, ఏ అడ్డు లేని ఏకీభావలహరిని కూడా దర్శిద్దాం.

27. శ్రీమన్! రాఘవ! బాలరూప! రుచిరత్వత్ఫాలభాగే వహ
స్యత్యచ్ఛం లసదూర్ధ్వపుండ్రతిలకం భక్తాళిభోగ్యం సదా,
యద్వ్యాఖ్యాతి తవ స్వభావ మతులం త్వత్పాదపద్మాశ్రిత
త్వన్న్యస్తాత్మసమస్తభారమహనీయైః నిర్వాణానంతరం పరమ్.

శ్రీమన్! బాలరామా! నీవు, నీ అందమైన ఫాలభాగంలో తెల్లని ప్రకాశించే ఊర్ధ్వపుండ్రతిలకాన్ని ధరించి ఉన్నావు. అది భక్తులకు ఎల్లప్పుడూ భోగ్యమై ఉన్నది. ఆ ఊర్ధ్వపుండ్రతిలకం, నీ పాదపద్మాలను ఆశ్రయించినవారు, తమ రక్షణభారాన్ని అంతటిని నీ సన్నిధిలో సమర్పించినవారు అయిన మహనీయులచే నిత్యం భావించదగినది గొప్పది అయిన సాటి లేని నీ స్వభావాన్ని సూచిస్తున్నది వ్యాఖ్యానిస్తున్నది.

28. ఉద్యద్భానునిభం మహోన్నత మిదం శ్రీమత్కిరీటం తవ
శ్రీరామ! ప్రకటీకరోతి పరతాం నైసర్గికీం తే ఒక్షతామ్.

శ్రీపాదాంభోరుహయుగ్మమేత దతులం సందర్శయిత్వా తే ఽ ద్భుతం
సౌలభ్యాఖ్యమహాగుణం త్వరయతే మాం త్వాం ప్రపత్తుం హఠాత్.

శ్రీరామా! ఉదయించే సూర్యునితో సమానమైన, చాలా ఉన్నతమైన నీ కిరీటం నీకు సహజంగా ఉండే, ఏ అడ్డు లేని పరత్వ గుణాన్ని ప్రకటీకరిస్తున్నది. పద్మాలవంటి నీ ఈ రెండు పాదాలుకూడా నీకు ఉండే అద్భుతమైన సౌలభ్యం అనే మహాగుణాన్ని తెలియజేసి, నన్ను, నిన్ను శరణాగతిని వెంటనే చేయడం కోసం ప్రేరేపిస్తున్నది.

29. కోదండేషువరాభిభూషితకరద్వంద్వాభిరామాకృతిః
రామో బాలవపుర్ధరో విజయతే ఽ యోధ్యానగర్యాం విభుః
విశ్వామిత్రకృతాధ్వరావనకృతే సంప్రస్థితస్యాత్మనో
యో నః స్మారయతీహ రూప మమృతాత్ స్వాద్యం పరం మోహకమ్.

కోదండం, గొప్ప బాణం అనే వీటిచేత భూషింపబడిన రెండు చేతులను కలిగి ఉండడంవల్ల చాలా అందంగా ఉండే ఆకారాన్ని కలిగివాడు, బాలరూపాన్ని ధరించిన ప్రభువైన శ్రీరాముడు అయోధ్యానగరంలో గొప్పగా ప్రకాశిస్తున్నాడు. ఆ స్వామి, పూర్వం విశ్వామిత్రుడు చేసిన యజ్ఞాన్ని రక్షించడంకోసం తాను బయలుదేరినప్పుడు, ఎటువంటి రూపాన్ని తాను ధరించి ఉన్నాడో, అమృతం కంటే భోగ్యమైన, మిక్కిలి మోహాన్ని కలిగించే ఆ తన రూపాన్ని మనకు స్మరింప చేస్తున్నాడు.

30. భాస్వన్మౌలివిరాజితం సురుచిరోర్ధ్వాకారపుండ్రాంచితం
కేయూరాది విభూషితం మణిసరైః దీప్రం సమంతా త్తథా,
పశ్యన్మానసచౌర్యదక్ష మధురస్మేరాననేనాద్భుతం
నిత్యం చేతసి బాలరామవపుషం సంభావ్య మోదేతరామ్.

ప్రకాశించే కిరీటంతో వెలిగేవాడు, చాలా అందమైన ఊర్ధ్వాకారంలో ఉండే పుండ్రంచేత అలంకరింపబడినవాడు, కేయూరాలు మొదలైన ఆభరణాల చేత భూషింపబడినవాడు, మణిహారాలతో గొప్పగా ప్రకాశించేవాడు, చూచేవారి మనసులను కొల్లగొట్టడంలో సమర్థమైన, మధురమైన చిరునవ్వును కలిగిన ముఖంతో అద్భుతంగా ఉండేవాడు అయిన బాలరాముని రూపాన్ని నేను నిత్యం మనస్సులో మిక్కిలిగా భావించి చాలా ఆనందిస్తాను.

31. చంద్రాస్యం సువిశాల ఫాలతట మబ్జాక్షం సునాసం లసత్
కర్ణం కంబుసమానకంధర ముదారోరఃస్థలీరాజితమ్,
శుండాదండసమానబాహుయుగళం గంభీరనాభీవరం
ధ్యాయేయం వరబాలరామవపుషం భవ్యాబ్జపాదద్వయమ్.

చంద్రునివంటి ముఖాన్ని కలిగినవాడు, చక్కని, విశాలమైన నుదుటి భాగాన్ని కలిగినవాడు, పద్మాలవంటి నేత్రాలను కలిగినవాడు, చక్కని నాసికను కలవాడు, ప్రకాశించే కర్ణాలను కలవాడు, శంఖంతో సమానమైన కంఠాన్ని కలిగినవాడు, గొప్పదైన వక్షస్సుతో ప్రకాశించేవాడు, ఏనుగు తొండాలతో సమానమైన రెండు బాహువులను కలవాడు, లోతయిన గొప్ప బొడ్డును కలవాడు,

అందమైన, పద్మాల వంటి రెండు పాదాలను కలవాడు, గొప్ప అందమైన బాలరాముని రూపాన్ని ధరించినవాడైన స్వామిని నేను నిత్యం ధ్యానించాలి.

32. త్వద్బాహుద్వయసంశ్రితా జనకజా నాహారయత్యాత్మని,
త్రాసం కంచన కుత్ర చేతి గదితం రామాయణే మౌనినా,
తన్మార్గేణ పదద్వయీం తవ సమాశ్రిత్యాధునా నిర్భయాః
కౌసల్యావరపుత్ర! రాఘవ! వయం స్యామ ప్రభో! నిర్భరాః.

"నాహారయతి సంత్రాసం బాహూ రామస్య సంశ్రితా" (శ్రీరాముని రెండు బాహువులను ఆశ్రయించిన సీతాదేవి ఏమాత్రం భయాన్ని ఎప్పుడూ ఎక్కడా పొందలేదు) అని అంటూ వాల్మీకి మహర్షి రామాయణంలో పలికాడు. కౌసల్యాదేవికి గొప్ప కుమారుడవైన ప్రభూ! ఓ శ్రీరామా! అదే మార్గాన్ని అనుసరించి మేము ఇప్పుడు నీ పాదపద్మాలను ఆశ్రయించి, ఏమాత్రం భయాన్ని పొందనివారమై, ఎటువంటి ఆత్మరక్షణ భారాన్ని లేనివారమై కాగలము.

33. లోకే తామసభంజనాచ్చ, పరదుష్ప్రేక్ష్యత్వతః, సాత్త్వికైః
నిత్యం ధ్యేయతయా చ, యోగిహృదయాకాశే సమింధానతః,
సర్వక్షేమకరప్రకాశకతయా శ్రీమానయోధ్యాపురే
భాభాత్యర్కసమానదివ్యవిభవః శ్రీబాలరామప్రభుః.

అయోధ్యానగరంలో నెలకొని ఉండే బాల రామ ప్రభువు సూర్యునితో సమానమైన వైభవాన్ని కలిగి ఉన్నాడు. ఏ విధంగా అంటే,

సూర్యుడు లోకంలో ఉండే చీకటిని పోగొడుతున్నాడు. బాల రాముడు కూడా ఆ విధంగానే లోకంలో తామసగుణాన్ని లేకుండా చేస్తున్నాడు.

సూర్యుడు ఇతరులకు చూడడానికి సాధ్యం కాని విధంగా ప్రకాశిస్తున్నాడు. బాలరాముడు కూడా ఆ విధంగానే, తనను ద్వేషించే తామసులకు దర్శించడానికి సాధ్యం కానివాడై ఉన్నాడు.

సూర్యుడు సాత్త్వికులచే నిత్యం ధ్యానింపబడుతున్నాడు. బాలరాముడుకూడా ఎల్లప్పుడూ సత్త్వగుణాన్ని కలిగిన మహనీయులచేత సంధ్యావందనకాలంలో ఆరాధింపబడుతున్నాడు.

సూర్యుడు ఆకాశంలో గొప్పగా ప్రకాశిస్తున్నాడు. బాలరాముడు కూడా యోగుల హృదయాకాశంలో ఎల్లప్పుడూ గొప్పగా ప్రకాశిస్తున్నాడు.

సూర్యుడు లోకానికి క్షేమాన్ని కలిగించే ప్రకాశాన్ని కలిగి ఉన్నాడు. బాలరాముడుకూడా ఆ విధంగానే సమస్తలోకానికి మంచిని కలిగించే తేజస్సును కలిగి ఉన్నాడు. ఈ విధంగా పలు రీతులలో సూర్యునితో బాలరాముడు పోలికను కలిగి ఉన్నాడు.

34. కాంతిః శ్రీబాలరామ! ప్రసరతి మహతీ తే ముఖాదుద్గతా వా
త్వన్మౌళిత్వేన భూత్వా వద నతహృదయే వా విభాతీహ భవ్యా?

త్వత్పాదాంభోజయుగ్మోద్భవరుచివితతిః వోర్ధ్వమార్గేణ గత్వా
తే పీతాంబరాద్యాభరణతతితయా భ్రాజతే? బ్రూహి నాథ!.

ఓ బాలరామా! ఇక్కడ నీ దివ్యాలయంలో, నీ ముఖంనుండి పుట్టిన కాంతి పైకి ప్రసరించినదై, నీ కిరీటరూపంగా పరిణమించి, భక్తుల హృదయాలలో అందంగా ప్రకాశిస్తున్నదా? చెప్పు. నీ పాదపద్మాలు రెండిటినుండి పుట్టిన కాంతిసమూహం ఊర్ధ్వముఖంగా ప్రసరించి, నీవు ధరించిన పీతాంబరం మొదలైన భూషణాల సమూహంగా ప్రకాశిస్తున్నదా? స్వామీ! చెప్పు.

35. త్వన్మందస్మితకౌముదీరుచితతిః వేగా దధోమార్గతో
గచ్ఛంతీ పరిణామ మేత్యురసి తే ముక్తాసరాకారతః.
సైవాధఃక్రమగామినీ తవ కటీభూషాయితా రాఘవ!
త్వత్కాయే పరభాగకాంతివితతిం విస్తారయత్యద్భుతామ్.

రాఘవా! నీ ముఖంలో ఉండే మందహాసం అనే వెన్నెలయొక్క కాంతి సమూహం వేగంగా అధోమార్గంలో పయనిస్తున్నదై, నీవు, నీ వక్షఃస్థలంలో ధరించిన ముత్యాల హారాల ఆకారంలో పరిణామాన్ని పొందుతున్నది. ఆ విధంగానే, ఆ కాంతియే ఇంకా వేగంగా కిందకు పయనిస్తున్నదై, నీ కటిభాగానికి ఆభరణమై, నీ రూపంలో ఆశ్చర్యకరమైన పరభాగశోభాసమూహాన్ని విస్తరింప చేస్తున్నది.

36. యద్వస్తూని విభూషణాకృతితయా వా ఽ ప్యాయుధాకారతః
త్వద్దేహే విలసంతి తాని సకలాన్యప్రాకృతాన్యేవ హి,

యే తే ముక్తజనాః త్వదీయపరిచర్యాసక్తచిత్తా స్తథా
నిత్యా శ్చాపి తథా ఽ భవన్నవితథస్వేచ్ఛావశేన ప్రభో!

ప్రభూ! బాలరామా! ఏ యే వస్తువులు నీ దివ్యకారంలో ఆభరణరూపాలుగా, ఆయుధరూపాలుగా ప్రకాశిస్తున్నాయో, అవి అన్నీ కూడా అప్రాకృతాలే కదా. నిన్ను సేవించాలనే ఆసక్తి కలిగిన మనస్సు కల ముక్తులు, నిత్యులు ఎవరైతే ఉన్నారో, వారంతా కూడా, ఆ యా రూపాలలో తమ సంకల్పవశం వల్ల ఆవిర్భవించారు.

37. గాయత్రీప్రతిపాద్య భర్గపదసంవేద్యార్కమధ్యస్థితం
తే ఛాందోగ్యనుతం హిరణ్మయవపుః దేవస్య యత్ వర్తతే,
తత్ సర్వేక్షణసాక్షికం భవదిహాయోధ్యాపురి భ్రాజతే
దివ్యానేకధగద్ధగాయితమహాభూషావిదీప్రం ప్రభో!

ప్రభూ! గాయత్రీమంత్రంచేత ప్రతిపాదింపబడేది, భర్గశబ్దంచేత తెలియబడేది, సూర్యమండలం మధ్యలో నెలకొని ఉండేది, ఛాందోగ్యోపనిషత్తు స్తుతించినది అయిన బంగారు వర్ణంలోని ఏ నీ రూపం ఉన్నదో, అది, అందరి కన్నులకు గోచరం అయ్యేటట్లుగా ఇక్కడ అయోధ్యానగరంలో దివ్యాలు, అనేకవిధాలు, ధగధగా మెరసిపోతున్నవి అయిన గొప్ప గొప్ప ఆభరణసమూహాలతో అలంకరింపబడినదై ప్రకాశిస్తూ ఉన్నది.

38. పద్మం యద్విజితం తవారుణపదద్వంద్వేన సర్వాత్మనా
త్వద్దాస్యం విదధాతి తస్య వహనం కుర్వత్ ప్రభో! రాఘవ!,

హంతాస్మాద్ధి పరాజయాదపి విధీంద్రేశాద్యలబ్ధం ఫలం
తత్ ప్రాప త్వదనూనపాదయుగళీ కైంకర్య మవ్యాహతమ్.

ప్రభూ! రాఘవా! పద్మం, నీ ఎర్రని రెండు పాదాల వల్ల అన్ని విధాలుగాను పరాజయాన్ని పొందినదై, ఆ నీ పాదాలను మోయడంద్వారా నీకు దాస్యాన్ని చేస్తున్నది ఎంత ఆశ్చర్యం! ఈ పరాజయంవల్ల పద్మం, సనకసనాదిమునులు, బ్రహ్మ, ఇంద్రుడు, శివుడు మొదలైన దేవతలుకూడా పొందడానికి వీలుకాని, గొప్పదైన, నీ పాదాలను సేవించడం అనే నిరంతరమైన ఫలాన్ని పొందిందికదా.

39. త్వత్పాదార్పితదివ్యరత్నఘటితౌ మంజీరభూషావరౌ
ఏతా, వత్ర తథాగతౌ తవ పదే నిత్యౌ ప్రభో! సేవితుమ్,
యౌ తే మంగళవాచనాని కురుతః శ్రావ్యైః నినాదైః స్వకైః
వేదోక్తిప్రతిరూపకైః తవ ముఖోల్లాసప్రదైః రాఘవ!

ప్రభూ! రామచంద్రా! నీ రెండు పాదాలలో అలంకరింపబడిన, దివ్యమైన రత్నాలతో పొదగబడిన మంజీరాలు రెండు కూడా, నీ పాదాలను సేవించడం కోసం ఆ రూపంలో ఇక్కడకు వచ్చిన నిత్యులు. ఈ విధంగా మంజీరాల రూపంలో ఉండే ఈ ఇద్దరు నిత్యులుకూడా వేదసూక్తాలకు మాఱు రూపాలైనవి, నీకు ముఖానికి వికాసాన్ని కలిగించడంలో సమర్థమైనవి, వినడానికి సొంపైనవి అయిన తమ ధ్వనులతో నీకు మంగళాశాసనాన్ని చేస్తున్నాయి.

40. సాక్షాన్నారాయణ స్త్వం రఘువర! తదిహాంభోరుహం కోమలం యత్
పాదౌ ధత్తే తవేతా, వనుభవతి న హి గ్లాని మల్పా కదా ఽ పి.
కిం చాపూర్వా మమేయాం ద్యుతి మపి సురభిం మార్దవం చైతి నిత్యం
త్వత్పాదద్వంద్వసంగః ప్రదిశతి సకలస్యాపి సామ్యం త్వయా హి.

ఓ రఘువరా! నీవు సాక్షాత్తు నారాయణుడవు. (అంటే నీటిని నీకు స్థానంగా కలవాడవు, నీటికి ఆధారమైనవాడవు) అందువల్ల, ఇక్కడ అయోధ్యలో ఉండే ఆలయంలో, కోమలమైన ఏ తామరపువ్వు నీ పాదాలను ధరిస్తూ ఉన్నదో, కొంచెం కూడా అది శ్రమను పొందడం లేదు. అంతే కాదు, అది ఇంతకు ముందు తనకు లేనటువంటి గొప్పదైన కాంతిని, పరిమళాన్ని, సౌకుమార్యాన్ని నిత్యం పొందుతున్నది. ఎందుకంటే, నీ పాదాల సంబంధం అనేది దేనికైనా సరే నీతో సామ్యాన్ని కలిగిస్తుదికదా.

41. కిం తే స్థాన మతిప్రియం? రఘుపతే! సీతామనోమందిరం
వా? రామాయణభవ్యకావ్య మథవా? వైకుంఠధామా ఽ థవా?
వా స్యాన్మారుతిమానసే? కిం వా ఽఽలయః సుందరః
సాకేతే? వద బాలరామ! హృదయం నో దేశికానాం సతామ్?

బాలరామా రఘుపతీ! నీకు చాలా ఇష్టమైన చోటు ఏదో చెప్పు.. సీతామనోమందిరమా? లేక, రామాయణకావ్యమా? లేక, వైకుంఠంలో ఉండే దివ్యధామమా? లేక, హనుమంతుని మనస్సా? లేక, అందంగా ఉండే అయోధ్యలోని మందిరమా? లేక, గొప్పవారైన మా ఆచార్యుల హృదయమా?

42. వాల్మీకేః హృది వా ప్రభో! వససి? వా శ్రీదేశికానాం హృది?
స్వాంతే కంబకవేశ్చ వాఽ? థ తులసీదాసస్య వా మానసే?
శ్రీరామావరజస్య వా హృది? వద, శ్రీశైలపూర్ణస్య వా?
శ్రీమత్కృష్ణగురో శ్చ వా హృది గురోఃి? గోవిందరాజస్య వా?

ప్రభూ! శ్రీరామాయణాన్ని రచించిన వాల్మీకిమహర్షి హృదయంలో నివసిస్తున్నావా? లేక, ఆ శ్రీరామాయణాన్ని అందమైన రఘువీరగద్యం అనే స్తోత్రంగా రచించిన శ్రీవేదాంతదేశికుల హృదయంలో నివసిస్తున్నావా? లేక, నీ కథను అందమైన కంబరామాయణం అనే ద్రావిడప్రబంధంగా రచించిన కంబమహాకవి హృదయంలో నివసిస్తున్నావా? లేక, హిందీభాషలో అందమైన తులసీ రామాయణం అనే కావ్యంగా రచించిన తులసీదాసు హృదయంలో నివసిస్తున్నావా? లేక, శ్రీరామాయణంలోని రహస్యార్థాలు అన్నీ ఈ లోకంలో ప్రచారం కావడానికి మూలభూతులైన శ్రీరామానుజులనే మహాచార్యుల హృదయంలో నివసిస్తున్నవా? లేక, ఆ అర్థాలను అన్నిటిని ఆ మహాచార్యులకు ఉపదేశించిన శ్రీశైలపూర్ణుల హృదయంలో నివసిస్తున్నావా? లేక, శ్రీరామాయణంలోని శ్లోకకరత్నాలకు తనిశ్లోకి అనే వ్యాఖ్యానాన్ని అనుగ్రహించిన శ్రీకృష్ణసూరి అనే ఆచార్యుల హృదయంలో నివసిస్తున్నావా? లేక, శ్రీరామాయణానికి అద్భుతమైన వ్యాఖ్యానాన్ని రచించిన శ్రీగోవిందరాజులనే ఆచార్యుల హృదయంలో నివసిస్తున్నావా? బదులు చెప్పు.

43. శ్రీరామః సకలాగమార్థవిలసద్ధర్మాకృతిః వర్ధతామ్
శ్రీరామో మహనీయసంస్కృతిసదాచారాకృతిః వర్ధతామ్,
శ్రీరామః పురుషాకృతౌ సముదితో నారాయణో వర్ధతామ్.
శ్రీరామో జగతాం ప్రమోదజనకో సంవర్ధతాం సంతతమ్.

సకలవేదాలలో చెప్పబడిన ధర్మాలకు ఆకారం అనదగిన శ్రీరాముడు వర్ధిల్లాలి. గొప్ప సంస్కృతికి, సదాచారానికి ఆకారం అయిన శ్రీరాముడు వర్ధిల్లాలి. పురుషుని రూపంలో అవతరించిన నారాయణుడైన శ్రీరాముడు వర్ధిల్లాలి. సకల జగత్తుకు ఆనందాన్ని కలిగించే శ్రీరాముడు వర్ధిల్లాలి.

44. సూరీంద్రః కులశేఖరః తవ సుధాతుల్యం చరిత్రం ప్రభో!
గీతైః ద్రావిడవాఙ్మయైః వ్యరచయ న్నిత్యానుభావ్యార్థదైః,
ఆంధ్ర్యా మప్యతివేలభక్తిభరితః శ్రీత్యాగరాజో ఽ వదత్
గీతీః త్వద్గుణవైభవామృతరసస్నిగ్ధాః మనోరంజకాః.

ప్రభూ! కులశేఖరులు అనే గొప్ప ఆళ్వార్లు అమృతంతో సమానమైన నీ చరిత్రను ద్రావిడభాషలో నిత్యం భావించదగిన అర్థాలను తెలిపే పాశురాలతో రచించారు. ఆంధ్రభాషలోకూడా అంతు లేని భక్తిని కలిగిన, శ్రీత్యాగరాజ భాగవతార్ నీ గుణవైభవం అనే అమృతరసంతో తడిసి ఉండేవి మనసును రంజింప చేసేవి అయిన గీతాలను రచించారు.

45. అర్చారూపిణ మాదిశేషశయనం శ్రీరంగనాథం పురా
యం త్వం భక్తియుతోఽ ర్చయః క్షితిజయా ఽ యోధ్యాపురే రాఘవ!,

తం దేవం హృదయస్థితం తవ విభో! సంద్రష్టునేత్రోత్సవే
పశ్యామీహ మహోజ్జ్వలాకృతివరే తే బాలరామా ఽ ధునా.

రాఘవా బాలరామా! ఆదిశేషశయనంలో పరుండి ఉండేవాడు, అర్చారూపి అయిన ఏ శ్రీరంగనాథుని నీవు పూర్వం సీతాదేవితో కలిసి అయోధ్యానగరంలో భక్తిపూర్వకంగా అర్చించావో, ఆ స్వామిని, ఇక్కడ అయోధ్యానగరంలో, చూచేవారి నేత్రాలకు ఆనందాన్ని కలిగించే, చాలా ఉజ్వలమైన నీ గొప్ప రూపంలో, ఇపుడు దర్శిస్తున్నాను.

46. భక్తాగ్రేసరరామదాస హృదయాంతఃస్పందనారూపకం
రమ్యం దాశరథేః శతం సుమధురై రర్థైః రసప్లావితమ్,
సుశ్రావ్యైః పదగుంభనైశ్చ భరితం చాంధ్ర్యాం ప్రణీతం, సదా
రామ! త్వత్పదభక్తవర్య హృదయాణ్యార్ద్రీకరోతి ప్రభో

శ్రీరామా! భక్తాగ్రేసరుడైన రామదాసు హృదయం లోపల కలిగిన స్పందనల ప్రతిరూపమైనది, చాలా అందమైనది, మధురమైన అర్థాలతో భక్తిరసప్లావితమైనది, వినడానికి సొంపుగా ఉండే పదాల గుంఫనాలతో చాలా నిండినది, ఆంధ్రభాషలో రచింపబడినది అయిన దాశరథీశతకం నీ పాదాలలో భక్తిని కలిగిన మహానుభావుల హృదయాలను విన్న వెంటనే, ప్రభూ! ద్రవీకరిస్తున్నది.

47. కప్యాసం పుండరీకం తవ నయన యుగం స్వర్ణ కేశం చ సర్వం
రూపం చాపాద శీర్షం ప్రవిలసతితరాం బాల రామ ప్రభో తే,

ఏ తత్తే రూప మస్మాత్ రఘువర! సవితుః మండలాంతఃస్థ మూహే
గాయత్రీ మంత్రవేద్యం సకలశుభకరం భర్గశబ్దాభిధేయమ్.

బాలరామప్రభూ! నీ రెండు నేత్రాలు నిండైన నీటిలో ఉన్నవి, సూర్యుని చేత వికసింపబడినవి, బలమైన తామర కాడలను కలిగినవి అయిన తామర పూలవలె ఉన్నాయి. నీ కేశాలు బంగారం వలె ఆకర్షణీయమైన కాంతిని కలిగి ఉన్నాయి. నీ శరీరం ఆపాదమస్తకం బంగారం వలె గొప్పగా ప్రకాశిస్తున్నది. ఈ కారణంచేత, ఓ రఘువరా! నీ రూపం గాయత్రీ మంత్రం చేత తెలియబడేది, సమస్త శుభాలను కలిగించేది, భర్గశబ్దంచేత చెప్పబడేది అయిన, సూర్యమండలంలో ఉండే నీ రూపంగా నేను భావిస్తున్నాను.

48. మౌళిః స్వర్ణమయీ తవ ప్రథయతే సర్వప్రభుత్వం ప్రభో!
యన్మధ్యే దివసస్పతేః ప్రతికృతిః సమ్యక్కృతా యోజితా,
యా చానేకవిలక్షణైః మరకతైః వజ్రైశ్చ వైడూర్యకైః
ముక్తాద్యైశ్చ సుయోజితా దశశతాదిత్యప్రభేద్ధా చ యా.

ప్రభూ! నీవు నీవు ధరించిన కిరీటం బంగారంతో చేయబడినది. నీవు అందరికీ ప్రభువు అనే విషయాన్ని వ్యక్తం చేస్తున్నది. ఆ కిరీటం మధ్యలో సూర్యుని ఆకారంలో ఉండే, చక్కగా రూపొందించబడిన ఒక ప్రతికృతి అందంగా కూర్చబడింది. అంతే కాకుండా, నీ కిరీటంలో విలక్షణమైనవి అయిన పలు మరకతమణులు, వజ్రాలు, వైడూర్యాలు, ముత్యాలు మొదలైన

రత్నాలు పొదగబడి ఉన్నాయి. నీ కిరీటం వేయి సూర్యుల కాంతులతో కలిగినదై గొప్పగా ప్రకాశిస్తూ ఉన్నది.

49. ఓంకార స్తు ధను ర్భవేదితి వదత్యామ్నాయశీర్షోదితా
సూక్తిఃి, సవ్యకరే శరాసనవరం ధత్సే సదా త్వం ప్రభో!,
ఏతేన ప్రతిబోధ్యతేఽత్ర సుమహత్తత్వం సుధీసమ్మతం
యత్తారాప్రతిపాదితః స భగవాన్ నారాయణో మాధవః.

ప్రభూ! ధనుస్సు ఓంకారాన్ని నిర్దేశిస్తున్నది అని ఉపనిషత్ సూక్తి తెలుపుతున్నది. నీవు నీ చేతిలో గొప్పదైన కోదండాన్ని సదా ధరించి ఉన్నావు. దీనివల్ల పండితులకు సమ్మతమైన ఒక తత్త్వం వ్యక్తం చేయబడుతున్నది. అది ఏమంటే, ప్రణవంచేత ప్రతిపాదింపబడే వాడు లక్ష్మీ నాథుడైన ఆ నారాయణుడే అని.

50. యా వంగుష్ఠనఖోత్తమౌ రఘుపతేఃి రాకాశశాంకం రుచా
స్వాకారేణ చ లీలయా విహసనం కర్తుం క్షమౌ జాగ్రతఃి,
తత్కాంత్యాఖ్యసుధానదీప్రభవితా శీతోర్మిమాలా నతం
దాసం మా మభిషించతాం భవభవత్తాపప్రభావాతురమ్.

శ్రీరఘురామునియొక్క ఏ రెండు గొప్ప బొటనవేళ్ళ గోళ్ళు ఉన్నాయో, అవి, పూర్ణచంద్రుని అవలీలగా ఆకారంలోనూ, కాంతిలోనూ జయిస్తూ ఉన్నవి. అటువంటి ఆ రెండు బొటనవేళ్ళనుండి పుట్టిన కాంతి అనే అమృతనదినుండి పుట్టిన

చల్లని కెరటాల వరుస సంసారంనుండి పుట్టే తాపంచేత ఆతురుడను, శరణాగతుడైన నన్ను అభిషేకించాలి.

51. దేవ! త్వం సూర్యనారాయణ ఇతి జగతి స్తూయతే వేదవిద్భిః
కిం చ త్వం సూర్యవంశోద్భవ ఇతి చరితం వక్తి వాల్మీకినోక్తమ్.
తాదృక్షత్వత్ప్రభావా తవ పదకమలం నిత్యసంశోభి భూత్వా
త్వద్దివ్యాకారశోభావికసితనతహృత్పద్మసామ్యం విధత్తే.

దేవా! నీవు లోకంలో సూర్యనారాయణుడవు అని వేదవేత్తలచేత స్తుతింపబడుతున్నావు. అంతే కాకుండా, నీవు సూర్యవంశంలో అవతరించావు – అని వాల్మీకి రచించిన శ్రీరామాయణం తెలుపుతున్నది. అటువంటి నీ ప్రభావంచేత నీ పాదకమలం నిత్యం ప్రకాశించేదిగా ఉన్నదై, నీ దివ్యమంగళరూపకాంతులచేత వికసించిన భక్తహృదయకమలంతో సామ్యాన్ని విశేషంగా కలిగి ఉన్నది.

52. స్మేరేణామృతసారసంగ్రహనిభేనాకర్షయన్నాశ్రితాన్
రామః తత్కుశలాదికాన్ నతసుహృన్మోనేన సంపృచ్ఛతి,
"రామః సుస్మితపూర్వకం నిగదతీ"త్యుక్తిః మునే ర్యాఽస్తి తాం
మూర్తిః బాలరఘూత్తమస్య తనుతే సువ్యాకృతాం సాధు నః.

అమృతసారసంగ్రహం అని అనదగిన తన చిరునవ్వుతో భక్తులను ఆకర్షిస్తూ, భక్తుల విషయంలో సుహృత్తు అయిన అయోధ్యలోని శ్రీరాముడు వారి కుశలం మొదలైనవానినిగూర్చి మౌనంగానే అడుగుతున్నాడు. " స్మితపూర్వాభిభాషీ రాఘవః"

(శ్రీరాముడు చిరునవ్వుతో పలకరిస్తాడు) అని వాల్మీకిమహర్షి పలికిన సూక్తి ఏదైతే ఉన్నదో, దానిని అయోధ్యలో ఉండే బాలరాముని మూర్తి మధురంగా మనకు వాఖ్యానిస్తున్నది.

53. యద్రూపం విజితేంద్రియానపి మునీన్ సమ్మోహితాన్ కుర్వతే
యత్సీతాహృదయాంబుజాసనవరే నిత్యం సమింధే తరామ్,
యద్విశ్లేషశుచా చరాచరజగత్ సంప్రాప తాపం మహత్
తత్సాకేతపురే ఽ ధునా విజయతే సత్ సర్వమోదప్రదమ్.

ఏ రూపం, జితేంద్రియులైన మహర్షులను సైతం మోహాన్ని పొందేటట్లుగా చేస్తున్నదో, ఏ రూపం, సీతాదేవి హృదయపద్మం అనే గొప్ప ఆసనంలో నిత్యం గొప్పగా ప్రకాశిస్తున్నదో, ఏ రూపాన్ని విశ్లేషించిన దుఃఖంచేత చరాచరజగత్తు అంతా గొప్ప సంతాపాన్ని పొందిందో, ఆ రూపం, ఇప్పుడు అయోధ్యానగరంలో అందరికీ ఆనందాన్ని కలిగించేదిగా గొప్పగా ప్రకాశిస్తున్నది.

54. త్వద్వక్త్రాబ్జసముత్థితామృతరసస్రోతస్వినీ వా భవేత్?
తత్సందర్శనకౌతుకాదుపగతాలోకోత్థమోదో ఽ థ వా?,
సాకేతాలయ మాగతో ఽ స్మి పునరిత్యుద్యత్ప్రమోదో ఽ థవా?
త్వన్మందస్మితవైభవం కథ మహం వేద్మి ప్రభో? మాం వద.

నీ ముఖమండలం అనే చంద్రమండలం నుండి పుట్టిన అమృతనది అని భావించనా? లేక, నిన్ను దర్శించాలనే కుతూహలంతో నీ దగ్గరకు వచ్చినవారిని చూడడం వల్ల నీకు కలిగిన

ఆనందం అని భావించనా? "మళ్ళీ తిరిగి అయోధ్యలో ఆలయానికి చేరుకున్నాను" అని ఏర్పడిన ఆనందం అని భావించనా? ప్రభూ! నీ మందహాసవైభవాన్ని ఏమని నేను తెలుసుకోను? నీవే చెప్పు.

55. చక్షు స్తత్ సఫలం హి య త్తవ వపుః పశ్యేన్మనోజ్ఞం ప్రభో!
వాణీ సా సఫలా హి యా రఘుపతే! సంస్తౌతి తే సద్గుణాన్,
తద్ధస్తద్వయ ముచ్యతే హి సఫలం యద్వందతే తే పదే
తజ్జన్మైవ హి జన్మ పశ్యతి జనో య స్త్వా మయోధ్యాపురే.

ప్రభూ! రఘునాథా! ఏ నేత్రం అయితే నీ మనోజ్ఞమైన రూపాన్ని చూడగలదో, ఆ నేత్రమే కదా సఫలం. ఏ వాక్కు అయితే నీ సద్గుణాలను స్తుతిస్తూ ఉన్నదో, ఆ వాక్కే కదా సఫలం. ఏ రెండు చేతులు అయితే నీ పాదాలను నమస్కరిస్తున్నవో, అవే కదా సఫలం అని చెప్పబడుతున్నవి. ఎవడు నిన్ను అయోధ్యానగరంలో దర్శిస్తున్నాడో, అతని జన్మయే కదా జన్మ.

56. త్వద్భాస్వన్మకుటప్రభాఖ్యతటినీ స్నాతం మదీయం మనః
త్వత్ప్రేమామృతపూర్ణభుక్తి మనుభూయ ప్రాప్తశక్తి ప్రభో!
తద్వక్షస్సువిశాలదివ్యపురసంచారేణ ముగ్ధం, తతః
త్వత్పాదద్వయవృక్షమూలసుతలచ్ఛాయాగతం మోదతే.

ప్రభూ! ప్రకాశించే నీ కిరీటంనుండి పుట్టిన కాంతులు అనే నదిలో స్నానం చేసిన నా మనస్సు, నీ చిరునవ్వు అనే అమృతాన్ని పూర్ణంగా భుజించి, శక్తిని పొందినదై, నీ వక్షస్సు అనే చాలా

విశాలమైన దివ్యమైన పురంలో సంచరించి, దానివల్ల మోహాన్ని పొందినదై, ఆ తరువాత, నీ పాదద్వయం అనే వృక్షంయొక్క మూలం కింద ఉండే నీడను చేరినదై ఆనందిస్తున్నది.

57. రామ! త్వద్వదనే సరోవరవరే ఽత్రాహం విగాహే ఽ సమే
యస్మిన్ నేత్రయుగం తవాంబుజవరద్వంద్వోపమం భాసురమ్,
సుభ్రూయుగ్మ మపి ద్విరేఫతతినా తుల్యం, ప్రవాళక్రమో
రక్తాభాధరపల్లవో ఽ పి జలవ ద్వ్యాప్తా వినీలప్రభా.

బాలరామా! సాటి లేని సరస్సువంటి నీ ఈ ముఖాన్ని నేను దర్శించి, ఆనందిస్తున్నాను. లోకంలో, సరస్సులో తామర పువ్వులు, ఆ తామర పూల పైన వాలిన తుమ్మెదల సమూహం, ఎర్రని పగడపు తీగలు, నీలవర్ణంలో మెరిసే జలసమూహం ఉంటాయి. ఇవి అన్నీ కూడా నీ ముఖంలో ఉన్నాయి. సరోవరంవంటి నీ ముఖంలో భాసించే రెండు నేత్రాలు రెండు గొప్ప తామర పువ్వులవలె ఉన్నాయి రెండు కనుబొమలు తుమ్మెదల సమూహంతో సమానంగా ఉన్నాయి. ఎర్రని కాంతిని కలిగిన నీ అధరంకూడా పగడాలవలె ఉన్నది. ముఖంలో అంతటా వ్యాపించిన నల్లని కాంతి సరస్సులో అంతటా వ్యాపించి ఉండే జలంవలె ఉన్నది.

58. సాకేతే సరయూః సదా స్తువతి సాద్గుణ్యస్య తే వైభవం
వీచీనాం మధురస్వనైః శ్రుతియుగీమోదప్రదానక్ష మైః,
వాయు శ్చాపి తవాతులాద్భుతరస స్యందీన్యయోధ్యాపతే!
చారిత్రాణి వదన్ చరత్యనుకలం ముత్ప్రేరితాత్మాశయః.

అయోధ్యానగరప్రభూ! సాకేతదివ్యనగరంలో సరయూనది చెవులకు ఆనందాన్ని కలిగించగలిగిన, మధురంగా ధ్వనించే తన కెరటాల సవ్వడులతో నీ సద్గుణవైభవాన్ని ఎల్లప్పుడూ స్తుతిస్తూ ఉన్నది. వాయువుకూడా, సాటి లేని, అద్భుతరసాన్ని చిందించే నీ చరిత్రలను ఎల్లప్పుడూ పలుకుతూ, ఆనందంచేత ప్రేరేపింపబడిన మనసును కలవాడై, నిరంతరంగా అంతటా సంచరిస్తూ ఉన్నాడు.

59. కారుణ్యం తే ఽ క్షియుగ్మే తవ భుజయుగళే శౌర్యవీర్యప్రతాపాः
వాత్సల్యం మందహాసే విలసతి మృదుతా భాతి చిత్తే త్వదీయే
ఔదార్యం చాపి వక్షస్యతులమధురిమా చాకృతేः సన్నివేశే
సర్వం సౌగుణ్య మత్రాఖిలనయనసమక్షం బాలరామ! ప్రభాతి.

బాలరామా! మీ రెండు నేత్రాలలో దయ ప్రకాశిస్తూ ఉన్నది. ఈ రెండు భుజాలలో శౌర్యం, వీర్యం, ప్రతాపం అనే గుణాలు ప్రకాశిస్తున్నాయి. వాత్సల్యం అనే గుణం నీ చిరునవ్వులో ప్రకాశిస్తున్నది. మృదుస్వభావం అనేది నీ మనసులో ప్రకాశిస్తున్నది. ఔదార్యంకూడా నీ వక్షస్సులో ప్రకాశిస్తున్నది. అంతులేని మాధుర్యం అనే గుణం నీ ఆకృతిసన్నివేశంలో ప్రకాశిస్తున్నది. నీ సమస్త సుగుణాల సమూహం ఇక్కడ అయోధ్యా నగరంలో సకలజనుల సమక్షంలో గొప్పగా ప్రకాశిస్తున్నది.

60. త్వత్కాయే నీలకాంతిः తవ మకుటవరే హీరకశ్వేతకాంతిः
పీతాభా దివ్యవస్త్రే తవ లసదధరే రక్తకాంతిः విశిష్టా,

కృష్ణా త్విట్ కుంతలానా మపి రఘువర! సంభూయ భవ్యస్వరూపే
శోభాం వాచా మగమ్యాం తవ నయనహరాం హంత! సంపాదయంతి.

రఘువరా! నీ దేహంలో ఉండే నీలకాంతి,, గొప్పదైన నీ కిరీటంలో పొదగబడిన వజ్రాలలోని తెల్లని కాంతి, ఆ విధంగానే, పీతాంబరంలో భాసించే పచ్చని కాంతి, ఎర్రగా ప్రకాశించే గొప్పదైన నీ అధరంలోని విలక్షణమైన ఎర్రని కాంతి, నీ కేశపాశంలోని నల్లని కాంతి – అనే ఇవి అన్నీ కూడా కలసి, నీ అందమైన రూపంలో మాటలకు అందని, కన్నులను ఆకర్షించే శోభను, ఆహా! కలిగిస్తున్నవి.

61. తన్మార్గం బహుధా ఽ °వలంబ్య కవయః శ్రీకాళిదాసాభిధ
శ్రీదిఙ్నాగమురారిభాసభవభూత్యాద్యాః అనేకే ప్రభో!
త్వచ్చారిత్రగుణావళీమధురసాస్వాదక్రియాలోలుపాః
షట్పాదా ఇవ భవ్యకావ్యరచనాం చక్రుః సతాం రంజనీమ్.

ఈ వాల్మీకి చూపిన మార్గాన్ని అనుసరిస్తూ శ్రీకాళిదాసు, మురారి, భాసుడు భవభూతి మొదలైన అనేక కవులు, నీ చరిత్ర, గుణసమూహం అనే తేనెను ఆస్వాదించడంలో చాలా ఆసక్తిని కలిగిన తుమ్మెదలవలె, చాలా అందమైన, నీ గాథలను తెలిపే కావ్యరచనలను చేశారు.

62. శ్రీమాన్ నారదనామకో మునివరో వాల్మీకినామా మునిః
ఏతౌ గానవిచక్షణౌ కుశలవౌ శ్రీమాన్ హనూమానితి,

యే త్వత్సద్గుణవర్తనాదికథనవ్యాపారసక్తాశయాః
తేభ్యో రాఘవ! భక్తిపూర్వ మసకృత్ కుర్వే నమాంస్యన్వహమ్..

ఓ శ్రీరామచంద్రా! సదా భగవద్గుణగానాన్ని చేయడం అనే సంపదను కలిగినవాడైన, నీకథను మొట్టమొదటగా వాల్మీకి మహర్షికి ఉపదేశించిన నారదమహర్షి, ఆ మహర్షినుండి విన్న నీ చరిత్రను శ్రీరామాయణకావ్యంగా వెలయించిన వాల్మీకి మహర్షి, ఆ రామాయణాన్ని లోకంలో గానం చేసి, ప్రచారం చేసిన, గానకళావిచక్షణులైన కుశలవులు, ఎల్లప్పుడూ నీ గుణగానాన్ని చేయడం అనే సంపదను కల హనుమానుడు – అనే ఈ మహనీయులు అందరూ నీ చరిత్ర, గుణాలు మొదలైనవాటిని చెప్పడంలో ఎల్లప్పుడూ ఆసక్తిని కల హృదయాలను కలవారు. ఓ శ్రీరామచంద్రా! అటువంటి మహనీయులకు నేను మాటిమాటికి భక్తితో నమస్కరిస్తున్నాను.

63. "భావో గచ్ఛతి నాన్యతో మమ సదే" త్యుక్త్వాంజనేయో మహాన్
త్వత్సౌగుణ్యరసానుభూతివివశో ఽ ద్యాప్యత్ర లోకే ఽ స్తి హి,
శ్రీమద్రాఘవ! తాదృశం వితర మే త్వత్సద్గుణాంభోనిధి
ప్రాదుర్భూతసుధారసానుభవసుస్నిగ్ధాశయం నిత్యశః.

ప్రభూ! శ్రీరామా! "భావో నాన్యత్ర గచ్ఛతి" (నా మనస్సు నీ కళ్యాణ గుణానుభవాన్ని పొందడం కంటే వేరొక విషయంలో ఆసక్తిని పొందడం లేదు,) అని అంటూ మహానుభావుడైన హనుమంతుడు ఎల్లప్పుడూ నీ కళ్యాణ గుణానుభవంతో

పరవశమైన హృదయాన్ని కలవాడై, ఈ లోకంలో ఈనాటికీ కూడా ఉన్నాడు. శ్రీరాఘవా! నాకు కూడా అటువంటి నీ కళ్యాణగుణసముద్రంనుండి ఉద్భవించిన అమృతరసాన్ని అనుభవించడంవల్ల చాలా స్నిగ్ధమైన హృదయాన్ని నాకు ప్రసాదించు.

64. కోదండం సవ్యహస్తే శరమపి చ కరే ఽన్యే విధృత్య ప్రభాభిః
శ్రీమన్! శ్రీబాలరామ! త్వమిహ దశదిశో రంజయన్నాత్థ కించిత్,
లోకే ధర్తుం ధనుర్వా శరమపి న హి మత్తో ఽస్తి కశ్చిత్ సమర్థః
సర్వే ఽప్యన్యే న యోగ్యా ఇతి వదసి తవైతేన రూపేణ హంత!

శ్రీమన్! శ్రీబాలరామా! నీవు కుడి చేతిలో కోదండాన్ని, ఎడమ చేతిలో బాణాన్ని ధరించి ఉండేవాడవై, నీ కాంతులతో పది దిక్కులను ప్రకాశింప చేస్తూ, ఒక విషయాన్ని అందరికీ తెలియజేస్తున్నావు. అది ఏమంటే, లోకంలో ధనస్సును ధరించటానికి కానీ, బాణాన్ని ధరించడానికి కాని నేను తప్ప వేరే ఎవరు సమర్థులు కారు – అనే విషయాన్ని నీవు నీ ఈ రూపంతో వ్యక్తం చేస్తున్నావు.. ఆహా! ఎంత ఆశ్చర్యం!

65. స శ్రేయానిహ జాయమాన ఇతి వాక్ త్వాం స్తౌత్యనాదిః ప్రభో!
తచ్ఛ్రేయః పరిదృశ్యతే తవ శుభాకృత్యాం మహత్యామిహ,
తే రూపే స్వత ఏవ మంగళమయే సౌలభ్యముఖ్యా గుణాః
శోభాం మత్యధికాం చమత్కృతికరీం కుర్వంత్యహో! రాఘవ!

ప్రభూ! రాఘవా! " స ఉ శ్రేయాన్ భవతి జాయమానః" (భగవంతుడు ఈ లోకంలో ఆవిర్భవించినవాడైనపుడే ఎక్కువ ప్రకాశాన్ని కలిగినవాడు అవుతున్నాడు) అని వేదం నిన్ను కీర్తిస్తున్నది. అటువంటి శ్రేయస్సు నీ గొప్పదైన దివ్యరూపంలో స్పష్టంగా గోచరిస్తున్నది. సహజంగానే మంగళకరమైన నీ దివ్యరూపంలో సౌలభ్యం మొదలైన గుణాలు నీ శోభను అధికంగా, కన్నులకు మిరుమిట్లు గొలిపేదిగా, ఆహా! చేస్తున్నవి.

66. ధీరా స్తస్య విదంతి యోని మితి వేదోక్తిః ప్రసిద్ధా, తతః
సంస్తోతుం విభవం మితంపచజనాః నార్హంతి తే మాదృశాః,
వాల్మీకి ర్భగవానథార్హతి ముని శ్రీనారదో వా విభో!
వ్యాసో వాఽథ పరాశరోఽథ హనుమాన్ తత్తాదృశా విత్తమాః.

ప్రభూ!, "తస్య ధీరాః పరిజానంతి, యోనిమ్" (ఆ భగవంతుని అవతార రహస్యాన్ని గూర్చి బుద్ధిమంతులలో గొప్పవారు తెలిసికొంటున్నారు) అని వేదం చెప్పింది. అందువల్ల చాలా తక్కువ జ్ఞానాన్ని కలిగిన నావంటివారు నిన్ను స్తుతించడానికి యోగ్యులు కారు. వాల్మీకి భగవానుడు కానీ, లేక, నారద మహాముని కానీ, లేక వ్యాసమహర్షి కానీ, లేక, పరాశరమ మహర్షి కాని, లేక, అటువంటి మహనీయులు కానీ, నిన్ను స్తుతించడానికి అర్హతను కలిగినవారు.

67. త్వత్సౌగుణ్యరసైకలోలవిబుధా స్సర్వే ఽ పి, పుష్పోద్భవే
సంసక్తా ఇవ షట్పదా మధురసే, నాన్యం కదాపీచ్ఛతి,

తద్యుక్తం ఖలు, తేన సత్కవివరాః పుణ్యా స్త్వదీయాః కథాః
సంకీర్త్య ప్రమదం ప్రపద్య జనిసార్థక్యం ప్రయంతి ప్రభో!

ప్రభూ! నీ సుగుణాల సమూహం అనే రసాన్ని అనుభవించడంలో మిక్కిలి ఆసక్తిని కలిగిన పండితులు అందరూకూడా, పూలనుండి పుట్టిన మకరందరసంలో ఆసక్తిని కలిగిన తుమ్మెదలవలె, వేరొక విషయాన్ని దేనిని అనుభవించాలని కోరడం లేదు. ఇది యుక్తమే కదా. అందువల్లనే గొప్ప గొప్ప కవులు నీ పవిత్రచరిత్రలను వర్ణించి, ఆనందాన్ని పొంది, తమ జన్మసార్థక్యాన్ని పొందుతున్నారు.

68. వేదాహం పురుషం మహాంత" మితి సూక్తే పౌరుషే శ్రూయతే
విశ్వామిత్రమునిః జగాద చ తథైవ త్వాం ప్రభో! రాఘవ!,
ఏవం చేద్విభవం త్వదీయ మథ సంస్తోతుం మితజ్ఞానవాన్
క్వాహం క్వాహ మహో! కిమర్థ మధునా జల్పామ్యహం వ్యర్థతః.?

ప్రభూ! రాఘవా! " వేదాహం పురుషం మహాంతమ్" (పురుషశబ్దంచేత చెప్పబడే ఈ పరమాత్మను నేను తెలుసుకోవడానికి సాధ్యం కాని వైభవాన్ని కలిగినవాడని తెలిసికొంటున్నాను) అని పురుషసూక్తం నీ వైభవాన్నిగూర్చి చెబుతున్నది. గాయత్రీ మంత్రాన్ని దర్శించిన మహర్షి విశ్వామిత్రుడుకూడా నీ వైభవాన్నిగూర్చి చెప్పేటప్పుడు ఈ వాక్యంలోని అర్థాన్ని అనువదించాడు. నీ వైభవం ఇటువంటిది అయినప్పుడు, ఇక చాలా పరిమితమైన జ్ఞానాన్ని కలిగిన నేను నిన్ను

స్తుతించటానికి ఎంతటివాడను? నేను ఎంతటివాడను? నేను ఎంతటివాడను? అయ్యో! వ్యర్థంగా ఎందుకు నేను ఇప్పుడు నిన్నుగూర్చి జల్పిస్తున్నాను?

69. సత్యం జ్ఞాన మనంతరూపమితి తే వక్తి శ్రుతి ర్లక్షణం
స్యాత్తత్, కింతు మమేహ కాచన విభో! శంకాస్తి, తాం త్వం శ్రుణు,
తే ఽ సాధారణలక్షణం భవతి వా శీలం యతః తన్మునిః
వాల్మీకిః ప్రథమం జగాద ప్రథమే కావ్యే త్రయీసంమితే?

ప్రభూ! శ్రీరామా! "సత్యం జ్ఞానం అనంతం బ్రహ్మ" అని వేదం నీ లక్షణాన్ని చెబుతున్నది. అది అటు ఉండనీ. కానీ, ఒక సందేహం నా మనసులో ఉన్నది. దానిని విను. అది ఏమంటే, నీ అసాధారణ లక్షణం శీలగుణమా? ఎందుకంటే, దానినేకదా వాల్మీకిమహాముని వేదస్వరూపమైన శ్రీరామాయణం ఆరంభంలో ప్రస్తావించాడు!

70. సందృష్టే త్వయి సర్వసంశయచయో ద్రాక్ నశ్యతీతి శ్రుతౌ
ప్రోక్తోక్తిః విదితైవ, కింతు మహతీ శంకా ఽ త్ర తే దర్శనాత్,
శ్రీమన్! రాఘవ! రంజితా తవ తనుః త్వద్భూషణై ర్వా? ఽ థవా
త్వద్దివ్యాభరణాని రంజయతి తే దేహోత్థకాంతిః? వద.

శ్రీమన్! రాఘవా! "క్షీయంతే చాస్య కర్మాణి ఛిద్యంతే సర్వసంశయాః, -- తస్మిన్ దృష్టే పరావరే"ఆని వేదం నీ రూపాన్ని దర్శించగానే అన్ని విధాలయిన సందేహాలు వెంటనే తీరిపోతాయి-

అని చెప్పినది. ఈ మాట ప్రసిద్ధమైనదే. కానీ, అయోధ్యలో నిన్ను దర్శించగానే నాకొక గొప్ప సందేహం కలుగుతున్నది. నీ శరీరం నీవు ధరించిన అలంకారాలతో రంజితమైనదా? లేక, నీ దివ్యదేహంనుండి పుట్టిన కాంతి నీవు ధరించిన ఆభరణాలను రజింపచేస్తున్నదా? బదులు పలుకు.

71. త్వత్సాన్నిధ్యసమాగతానతజనానాం ప్రేక్షణాత్ ద్రాక్ ముఖం
తే మందస్మితచంద్రికాప్రభవితాపూర్వో వికారోఽంచతి,
త్వం శుద్ధో ఽ స్యవికార ఇత్యపి వచో యత్ పౌరాణికం వర్తతే
యద్యోష్మాం చ విదాం ప్రసిద్ధి మగమత్, యుక్తం కథం తత్ప్రభో?

ప్రభూ! నీ సాన్నిధ్యానికి వచ్చిన భక్తులను చూసిన వెంటనే, నీ ముఖాన్ని మందహాస చంద్రికవల్ల పుట్టిన అపూర్వమైన ఒక వికారం అలంకరిస్తున్నది. " "అవికారాయ శుద్ధాయ" అని అంటూ నిన్ను శ్రీవిష్ణుపురాణం ఏ వికారం లేనివాడవని, పరిశుద్ధుడవని స్తుతిస్తున్నది. ఈ సూక్తి పండితుల గోష్ఠిలో కూడా ప్రసిద్ధిని పొందినది. మరి ఈ సూక్తి, అంటే, నీవు ఏ విధమైన వికారం లేని శుద్ధుడవనే సూక్తి ఏ విధంగా కుదురుతుంది?

72. "వేదాంగ! స్వం న వేదే" తి వదతి నిగమో రాఘవ! త్వత్ప్రభావో
వేద్యో నైవ త్వయాపీతి, తదిహ మమ నాస్త్యర్హతా తే స్తవాయ,
కిం తు స్తోత్రాణి సంత్యేవ హి సకలవిదగ్రేసరాణాం గురూణాం
యై స్తేఽమేయస్వరూపామలసుగుణగణాద్యాః స్తుతా సాధురీత్యా.

రాఘవా! "సో అంగ వేద యది వా న వేద" (ఆ భగవంతుడు కూడా తన మహిమను తెలుసుకొనగలుగుతున్నాడో! లేడో!) అని అంటూ భగవానుడు కూడా తన మహిమను తెలుసుకోలేడని చెప్పింది. అందువల్ల నిన్ను నేను స్తోత్రం చేసే అర్హతను కలవాడను కాను. కానీ. ఏ లోటు లేదు. అన్నిటినీ తెలిసిన వారిలో చాలా గొప్పవారైన ఆచార్యులు అనుగ్రహించిన వి, నీ స్వరూప గుణగణాదులను చక్కగా ప్రతిపాదించగలిగినవి అయిన స్తోత్రాలు ఉండనే ఉన్నాయి కదా.

73. శోభా త్వద్దివ్యదేహే సరతి నిరుపమా కారణాద్రామ! కస్మాత్!,
కౌసల్యామంగళోక్తే? రథ ధరణిసుతామంగళాశాసనాద్వా?
యద్వా శ్రీమచ్ఛఠారిప్రభృతికవివరానేకభద్రోక్తి హేతోఃం
యచ్ఛ ప్రత్యుత్తరం మే! ప్రథితనతజనత్రాణధర్మైకదీక్ష!

శ్రీరామా! నీ పాదాలలో శరణాగతి చేసినవారిని రక్షించడం అనే ధర్మంలో అద్వితీయమైన దీక్షను కలవాడా! నీ దివ్య రూపంలో అపూర్వమైన ఒక కాంతి ప్రసరిస్తున్నదే. అది ఏ కారణం వల్ల? కౌసల్యాదేవి నీకు చేసిన మంగళాశాసనంవలననా? లేక, సీతాదేవి చేసిన మంగళాశాసనంవలననా? లేక, నమ్మాళ్వార్లు మొదలైన దివ్యసూరులు నీ విషయంలో చేసిన మంగళాశాసనంవల్లనా? నాకు బదులు చెప్పు.

74. త్వద్భవ్యారుణపాదపంకజరజఃసక్తిప్రభావాద్రజః
చిత్రం! సర్వ మభూదపగతం పత్న్యాః మునేః తత్క్షణాత్,

ఇత్యాహాదికవి, స్తదీయవచనం సంస్మృత్య పాదాంబుజే
తేఽ హం సంశ్రితవాన్, తతో మమ రజో యోధ్యాపతే! నాశయ.

అయోధ్యాపతీ! "నీ భవ్యమైన పాదపద్మాల రజస్సుయొక్క సంబంధప్రభావంచేత గౌతమధర్మపత్ని అయిన అహల్య యొక్క రజోగుణం అంతా ఆ క్షణంలోనే తొలగిపోయింది! ఆశ్చర్యం! " అని ఆదికవి వాల్మీకి మహర్షి తెలియజేశాడు. అతని మాటను స్మరించి, నీ పాదపద్మాలను నేను ఆశ్రయించాను. అందువల్ల, నీవు నా రజోగుణాన్ని తొలగించు.

75. రామ! త్వం సత్యకామో ఽ ప్యఘటితఘటనాకోవిదో ఽ పి త్వదీయో
రుద్ధః పట్టాభిషేకః, కథ? మితి మనసా చింతితే, స్పష్ట మేతత్,
త్వత్కైంకర్యాఖ్యరాజ్యే పదజలజయుగీం లక్ష్మణం తే ప్రపన్నం
కర్తుం పట్టాభిషిక్తం ఖలు వనగమనం త్వం తథా స్వీచకర్థ!.

శ్రీరామా! నీవు సత్యకాముడవు, అఘటితఘటనా–సమర్థుడవు. అయినప్పటికీ, నీ పట్టాభిషేకానికి అంతారాయం కలిగింది. దీనికి ఏమి కారణం? అని ఆలోచిస్తే, నా మనసుకు ఇది స్పష్టమైనది. నీ పాదపద్మాలను ఆశ్రయించిన లక్ష్మణుని కైంకర్యరాజ్యంలో పట్టాభిషిక్తుని చేయడంకోసంగానే నీవు ఆ విధంగా వనగమనాన్ని స్వీకరించావు. కదా.

76. "రామో రామ "ఇతి త్వదీయశుభకృన్నామానిశం భారతే
భక్తా స్తే సముదీరయంతి, న హి కశ్చిద్విస్మయో తత్ర మే,

కింత్వేతన్మహదద్భుతం మమ "హరే రామే"తి "రామే"తి తే
నామాని ప్రవదంతి రామ! సుజనాః తే ఽ పన్యదేశేషు చ.

శ్రీరామా! "రామ రామ" అని నీ శుభకరమైన నామాన్ని ఎల్లప్పుడు భారతదేశంలో ఉండే భక్తులు అనుసంధిస్తున్నాడు. ఈ విషయంలో నాకు ఏ ఆశ్చర్యం లేదు. కానీ, ఇది నాకు చాలా ఆశ్చర్యంగా ఉన్నది. అది ఏమంటే, విదేశాలలో ఉండే మహనీయులు కూడా హరే రామ! హరే రామ!, "అని అంటూ నీ నామాన్ని అనుసంధిస్తున్నారు.

77. **రామ! త్వం పితృవాక్యపాలనమహాధర్మస్య సూదాహృతిః**
సౌహార్దస్య చ నిర్మలా ప్రతికృతిః సౌందర్యస్య సద్దర్పణః,
సౌభ్రాత్రస్య సమస్తనిర్వచన మప్యచ్ఛా సుశీలాకృతిః
వీర్యస్య ప్రతిబింబ మద్భుత మహో! సాద్గుణ్యవారాంనిధిః.

శ్రీరామా! నీవు తండ్రి మాటను పాలించడం అనే గొప్ప ధర్మానికి గొప్ప ఉదాహరణం. సౌహార్దానికి నిర్మలమైన మారురూపం. సౌందర్యానికి స్వచ్ఛమైన దర్పణం. సౌభ్రాత్రానికి పూర్ణనిర్వచనం. సౌశీల్యగుణానికి స్వచ్ఛమైన ఆకారం. వీర్యగుణానికి అద్భుతమైన ప్రతిబింబం.. ఆహా! నీవు సద్గుణసమూహానికి సముద్రానివి.

78. **రామ! త్వం న హి లక్ష్మణేన విరహః ప్రాప్తోఽసి నిద్రామపీ–**
త్యాహాద్యః కవిశేఖరః, తదిహ సత్యం కర్తుకామః పునః,

శ్రీరామావరజం విలోక్య సమతామూర్తా, వయోధ్యాపురే
త్వం ద్రాగాగతవానసీతి హృది మే సంభావనా జాయతే.

శ్రీరామా! నీవు, నీకు తమ్ముడైన లక్ష్మణుడు నీ వెంట లేకుండా నీవు నిద్ర కూడా పోయేవాడవు కాదని ఆదికవి వాల్మీకి శ్రీరామాయణంలో చెప్పాడు. ఆ మాటను నీవు మళ్ళీ వాస్తవంచేయడం కోసంగా నీకు తమ్ముడు అయిన శ్రీరామానుజుని దివ్య సాకేతంలో ప్రతిష్ఠింపబడిన సమతామూర్తిలో చూచి, అయోధ్యానగరంలోకి వేగంగా నీవు వచ్చావు– అని నేను ఊహిస్తున్నాను.

79. కేచిత్ త్వాం కథయంతి సత్యకథనైకైకవ్రతీతి ప్రభో!
కేచిల్లోకవిలక్షణేన మహతా శీలేన భాసీతి చ,
కేచిత్ సంశ్రితరక్షణైకపరతాభావేన భాసీత్యపి
త్వం వస్తుస్థితి మత్ర తే వివృణుయాఃకీదృక్తయాఽసీతి మే.

ప్రభూ! కొందరు నిన్ను సత్యాన్ని చెప్పడం అనే అద్వితీయమైన వ్రతాన్ని కలిగినవాడవు అని అంటారు. మరి కొందరు లోకవిలక్షణమైన శీలగుణంతో ప్రకాశిస్తున్నావు అని అంటారు. ఇంకా కొందరు నిన్ను ఆశ్రయించినవారిని రక్షించడంలోనే అద్వితీయమైన శ్రద్ధను కలవాడవు అని అంటారు. నీవే ఈ విషయంలో నీవు ఎటువంటి స్వభావం కలిగినవాడవు? అనే విషయాన్ని నాకు తెలియజేయాలి.

80. సాఽయోధ్యా భువి యాఽపరాజితపురీతుల్యా జయేత్సంతతం
యస్యాం సా సరయూ స్సదా విరజయా తుల్యా సరంతీ స్థితా,
యత్రస్థా స్సకలా జనాః త్వయి సదాస్థానే భయాత్ కారణాత్,
సాధ్యా ముక్తజనా ఇవానుకలమప్యూచుఃు శుభాశంసనమ్.

రాఘవా! అపరాజిత ఆని అనబడే వైకుంఠనగరితో సమానమైన అయోధ్యాపురి ఎల్లప్పుడు వర్ధిల్లాలి. వైకుంఠనగరిలో విరజానది ప్రవహిస్తూ ఉన్నట్లే, ఈ అయోధ్యానగరంలో కూడా సరయునది ప్రవహిస్తూ ఉన్నది. ఈ వైకుంఠ నగరంలో నిత్యం భగవంతునకు నిత్యులు, ముక్తులు ఎల్లప్పుడూ మంగళాశాసనం చేస్తున్నట్లే, ఈ అయోధ్యానగరంలో ఉండే జనులు కూడా, ఉదయం సాయంకాలం అన్ని వేళలా, నీ విషయంలో అస్థానభయ శంకతో మంగళాశాసనం చేశారు.

81. యే సంసారభయాన్నివృత్తిపదవీ మిచ్ఛంతి, నేచ్ఛంతి తే
చిత్తేనాపి కదాచ కుత్ర చ రజఃప్రాప్తిం, పరంతు ప్రభో!,
ఇచ్ఛామీహ సదా త్వదీయచరణాబ్జద్వంద్వసేవారత
శ్రీమద్భక్తపదద్వయాంబుజరజో ధర్తుం శిరస్యన్వహమ్.

ప్రభూ! శ్రీరామా! ఈ సంసారభయంనుండి ఎవరు నివృత్తిని పొందాలని కోరుకుంటున్నారో, వారు, ఎవరూకూడా మనసులో అయినా, ఎక్కడైనా, ఎప్పుడైనా కూడా రజఃసంబంధాన్ని పొందాలని కోరుకోరు. కానీ, నేను మాత్రం, నీ పాదారవిందాలను రెండిటిని సేవించడంలో ఎల్లప్పుడూ ఆసక్తిని కలిగిన

మహానుభావులైన భక్తుల పాదపద్మాల రజస్సును ప్రతి దినం తలపై ధరించాలని కోరుకుంటున్నాను..

82. యౌ పాదౌ జనకప్రభుః నిజసుతోద్వాహే పురా ఽ శోధయత్
యౌ పాదౌ మునిపత్నిపాపనిచయం నిశ్శేషతోజహ్రతుః,
యౌ పాదౌ సకలావనిం నిజశుభాంకైః పావయామాసతుః
తౌ పాదౌ రఘునాయకస్య పరమప్రాప్యౌ నమామ్యన్వహమ్.

ఏ శ్రీరాముని పాదాలను, జనకప్రభువు, తన కుమార్తె అయిన సీతాదేవివివాహసమయంలో శోధించాడో, ఏ పాదాలు గౌతమమునిధర్మపత్ని అయిన అహల్యాదేవి పాపసమూహాన్ని అంతటినీ పూర్తిగా నశింప చేసిందో, ఏ పాదాలు సమస్తభూమిని తన మంగళకరమైన చిహ్నాలతో పవిత్రం చేసిందో, అటువంటి, శ్రీరామచంద్రుని పరమప్రాప్యాలైన పాదాలను ప్రతిదినం నమస్కరిస్తున్నాను.

83. యౌ పాదౌ జయతః ప్రవాళమణిరప్యుద్యద్దినేశం రుచా
యౌ పాదౌ జనకాత్మజాకరసరోజాతద్వయీసేవితౌ,
యౌ పాదౌ హనుమద్ధృదంబుజవరాసీనౌ సదా దీవ్యతః
తౌ పాదౌ శిరసా వహామి సతతం పోతౌ భవాంభోనిధేః.

ఏ శ్రీరామచంద్రుని పాదాలు పగడపుమణిని, ఉదయించే సూర్యుని కాంతితో జయిస్తున్నాయో, ఏ పాదాలు సీతాదేవి కరపద్మాలు రెండిటి చేత సేవింపబడ్డాయో, ఏ పాదాలు హనుమంతుని హృదయ పద్మంలో ఎల్లప్పుడు ప్రకాశిస్తున్నాయో,

అటువంటి శ్రీరామచంద్రమూర్తి పాదాలను ఎల్లప్పుడూ నమస్కరిస్తున్నాను. అవి సంసార సముద్రాన్ని దాటించే నావవంటివి.

84. పాదాంగుష్ఠనఖోత్తమద్వయశుభాకారస్య సామ్యా త్తవ
గ్లౌః పూర్ణః స్వగతాత్ మలాచ్చ సకలాన్ముక్తో ఽ భవద్రాఘవ!,
కించాసీదమృతాంశుతా ఽ స్య సతతం, హంత! ప్రభావః కియాన్?
తేం ఽగుష్ఠస్య, తదీయకాంతి రమలా మాం పావయిత్వాఽ వతాత్.

రాఘవా! గొప్పవైన నీ కాలిబొటనవేళ్ళ ఆకారంతో సామ్యాన్ని పొందడంవల్ల పూర్ణచంద్రుడు తనలో ఉండే కళంకాన్ని అంతటినీ పోగొట్టుకున్నవాడు అయ్యాడు. అంతేకాక, అతడు అమృతకిరణుడుకూడా అయ్యాడు. ఆహా! నీ పాదాంగుష్ఠాల ప్రభావం ఎంతటిదోకదా! అటువంటి, స్వచ్ఛమైన, నీ కాలి బొటనవేళ్ళ కాంతి నన్ను పరిశుద్ధుని చేసి, రక్షించాలి.

85. శ్రీరామాలమహో! తవాలయవరాకారస్య సందర్శనం
శ్రీరామాలమహో! సదా తవ పురే ఽ యోధ్యాభిధే సంస్థితిః,
శ్రీరామాలమహో! తవాద్భుతగుణస్తోమామృతాస్వాదనం
శ్రీరామాలమహో! త్వదాశ్రయపదార్చా వా ఽ ప్తు ముజ్జీవనమ్.

ఆహా! శ్రీరామా! ఉజ్జీవనాన్ని పొందడానికి నీ మంగళకరమైన దివ్యాలయాకారాన్ని దర్శిస్తే చాలు. ఆహా! శ్రీరామా! నీ నగరమైన అయోధ్యలో నివసిస్తే చాలు. ఆహా! శ్రీరామా! నీ అద్భుతమైన సద్గుణసమూహం అనే అమృతాన్ని ఆస్వాదిస్తే చాలు..

ఆహా శ్రీరామా! నీ పాదాలను ఆశ్రయించినవారి పాదాలను అర్చించినా చాలు.

86. శ్రీరామామితకిల్బిషాచరణతః సంసారఘోరభ్రమే
మజ్జంతం కరుణేక్షణైః జన మిమం సంశోధయిత్వా భృశమ్,
హస్తాభ్యాం పరిగృహ్య తే పదసరోజాతద్వయాధఃస్థలే
సంస్థాప్యానుగృహాణతే చరణకైంకర్యప్రదానాత్ప్రభో!

శ్రీరామా! అంతు లేని పాపాలను చేయడం వల్ల సంసారమనే ఘోరమైన సుడిగుండంలో మునుగుతూ ఉండే ఈ దాసుని నీ కరుణాకటాక్షాలతో చక్కగా శోధించి, నీ చేతులతో పరిగ్రహించి, నీ పాదపద్మాల కింద నిలిపి, నీ చరణకైంకర్యాన్ని ఇవ్వడం ద్వారా, ప్రభూ!, నన్ను అనుగ్రహించు.

87. గోష్ఠ్యాం త్వం విదుషాం కృపాలయ ఇతి ఖ్యాతో హి శ్రీరాఘవ!
త్వం మాం న క్షమసే యది ప్రభువర! స్యాత్ కీర్తిహాని స్తవ,
తత్ త్తే మా మతిపాపపంకిల మపి స్వీకర్తు మేవోచితం
లాభాయైవ తవ క్షమస్వ పదయోః తే మాం ప్రపన్నం సకృత్.

శ్రీరామా! పండితుల గోష్ఠిలో నీవు కృపానిలయుడవు అని ప్రసిద్ధిని పొందావు. ఇప్పుడు నన్ను నీవు క్షమించకపోతే నీకు కీర్తి హాని కలుగుతుంది సుమా. అందువల్ల, చాలా పాపాలను చేసినవాడను అయినప్పటికీ, నన్ను నీవు స్వీకరించడమే తగినది. నీ

లాభం కోసమే నీ పాదాలలో ఒక మారు ప్రపత్తి చేసిన నన్ను నీవు క్షమించు.

88. భక్తానుగ్రహకాంక్షయా రఘువర త్వాం భద్రశైలోత్తమే
క్షేత్రే శ్రీమధురాంతకే చ మధురే ఽ యోధ్యాలయే సుందరే,
క్షేత్రే చైకశిలాఖ్యకే వససి హి శ్రీరామతీర్థాదిషు
శ్రీమన్! స్వీకురు మే తథైవ హృదయం శీర్షం చ వస్తుం సదా.

రఘువరా! నీవు భక్తులను అనుగ్రహించడంకోసం భద్రాచలం అనే దివ్యక్షేత్రంలోనూ, శ్రీమధురాంతకం అనే అందమైన క్షేత్రంలోనూ, అయోధ్యానగరంలో ఉండే సుందరమైన ఆలయంలోనూ, ఆ విధంగానే, ఒంటిమిట్ట (ఏకశిల) క్షేత్రంలోను, శ్రీరామతీర్థం మొదలైన దివ్యక్షేత్రాలలోనూ నివసిస్తున్నావుకదా! శ్రీమన్! ఆ విధంగానే, నీవు నా హృదయాన్ని, శిరస్సును కూడా ఎల్లప్పుడూ వేంచేసి ఉండడం కోసం స్వీకరించవయ్యా.

89. దోషో తస్య భవేదితి త్వమవదః తీరే నదీనాం పతేః
కిం వా తత్ స్మరసి ప్రభో! రఘుపతే! కిం వ్యస్మరః బ్రూహి మే,
నానాకిల్బిషకారిణం చ పతితం సంసారగర్తే ఽ నిశం
మాం రక్షన్ త్వదుదీరితం చ వచనం సార్థం విదధ్యా ఇహ.

ప్రభూ! రఘుపతీ! " దోషో యద్యపి తస్య స్యాత్" అని అంటూ, నీవు రక్షించదలచినవానిలో దోషం ఉండడం అనేది దోషం కాదని నీవు సముద్రతీరంలో విభీషణ శరణాగతి సందర్భంగా

అన్నావు కదా. ఆ మాటను నీవు గుర్తించుకున్నావా? లేక, మరచిపోయావా? నాకు చెప్పు. అనేకమైన పాపాలను చేసినవాడను, ఎల్లప్పుడూ సంసారం అనే పాడు గోతిలో పడి ఉండేవాడను అయిన నన్ను రక్షించేవాడవై, నీవు పలికిన మాటను నీవు ఈ సందర్భంలో వాస్తవం చెయ్యి.

90. త్వం త్వాచార్యవచోవిధేయ ఇతి యత్ వల్మీకజర్షే ర్వచః
తత్సత్యం విదధాతు మర్షసి ఖలు శ్రీమన్నయోధ్యాప్రియ!
మా మాచార్యవరః త్వదీయసవిధే సంన్యస్తవానేవ సం–
రక్ష్యత్వేన, తతః కృపారసభరైః మాం వీక్ష్య పాహి ప్రభో!

వాల్మీకిమహర్షి శ్రీరామాయణంలో "భరద్వాజస్య శాసనాత్, అగస్త్యవచనాత్" అని అంటూ ఈ విధంగా మహనీయుల మాటల ప్రకారం నీవు నడచుకున్నావు అని అన్నాడు. శ్రీమన్! అయోధ్యా నగరాన్ని ప్రియమైన స్థానంగా కలిగినవాడా! ఆ మాటను నీవు ఇప్పుడు వాస్తవం చేయవలసి ఉన్నావు సుమా! ఆచార్యశ్రేష్ఠులు నన్ను, నీ సన్నిధిలో, నీచేత రక్షింపదగినవానినిగా ఇంతకు ముందే సమర్పించారు. అందువల్ల, నువ్వు నన్ను కరుణ నిండిన చూపులతో కటాక్షించి, ప్రభూ! రక్షించు.

91. కౌసల్యా శుభమంగళం యదకరోత్ పూర్వం తదద్యాస్తు తే
సీతా యత్ శుభమంగళం కృతవతీ తత్ బాలరామాస్తు తే,
యత్ ప్రోచుః శుభమంగళం మునిగణాః తత్సర్వ మద్యాస్తు తే
యద్భవ్యం చ జటాయు రాహ తదపి స్యాదద్య తే రాఘవ!

బాలరామా! పూర్వం ఏ మంగళా శాసనాన్ని కౌసల్యాదేవి చేసిందో, ఆ మంగళం ఇప్పుడు నీకు కలగాలి. ఏ శుభమంగళాన్ని సీతాదేవి నీకు చేసిందో, ఆ మంగళం ఇప్పుడు నీకు కలగాలి. ఏ మంగళాన్ని అరణ్యంలో ఉండే మునులు నీకు చేశారో, ఆ మంగళం నీకు ఇప్పుడు కలగాలి. రాఘవా! ఏం మంగళాన్ని జటాయువు నీకు చేశాడో ఆ మంగళం నీకు ఇప్పుడు మళ్ళీ కలగాలి.

92. సౌందర్యాయ నమో ఽ స్తు తే రఘుపతే! శీలాయ తే మంగళమ్
శౌర్యాయాప్రతిమాయ తే ఽ స్తు భవికం సత్యాయ తే మంగళమ్,
వాత్సల్యాయ నమో నమో శ్రితజనత్రాణస్వభావాయ తే.
కారుణ్యాయ జయో ఽ స్తు తే గుణగణాంభోధే! నమ స్తే నమః.

ఓ రఘుపతీ! నీ సౌందర్యానికి నమస్కారం అగుగాక! నీ శీలగుణానికి మంగళం అగుగాక! సాటి లేని నీ శౌర్యగుణానికి మంగళమగుగాక! నీ సత్య గుణానికి మంగళమగు గాక! నీ వాత్సల్య గుణానికి నమస్కారం అగుగాక! ఆశ్రితులను రక్షించే నీ స్వభావానికి మంగళమగుగాక! ఈ కరుణాగుణానికి మంగళ మగుగాక! సద్గుణ గణాలకు సముద్రంవంటివాడవైన నీకు మంగళమగు గాక!

93. యద్వన్మారుతిమానసాంబుజవరే ప్రీత్యా భవాన్ భాసతే
యద్వద్భద్రగిరీశమస్తకవరే ప్రీత్యా భవాన్ భాసతే,
యద్వచ్ఛ్రీమధురాంతకాభిధపదే. ప్రీత్యా. సదా భాసతే
యద్వద్దివ్యమనోహరే పురవరే ఽ యోధ్యాభిధే. భ్రాజతే
తద్వద్దేవ! మదీయమానససపురే ప్రీత్యా భవాన్ తిష్ఠతు.

ఏ విధంగా అయితే, నీవు హనుమంతుని మానసపద్మంలో ప్రీతితో నిలచి ఉన్నావో, ఏ విధంగా అయితే, నీవు భద్రాచలశిఖరంపై ప్రీతితో ఎల్లప్పుడూ వేంచేసి ఉన్నావో, ఏ విధంగా అయితే, శ్రీమధురాంతకం అనేది దివ్యక్షేత్రంలో ఎల్లప్పుడూ నివసించి ఉన్నావో, ఏ విధంగా అయితే, నీవు దివ్యమైన, అందమైన అయోధ్యా నగరంలో వేంచేసి ఉన్నావో, ఆ విధంగానే, నీవు ప్రీతితో నా మనస్సు అనే నగరంలో ఎల్లప్పుడూ వేంచేసి ఉండాలి.

94. ఆనీహారగిరీంద్రసేతువర మాప్రాచ్యాపరాంభోనిధిం
సర్వత్రాపి రఘుప్రవీర! నివసన్ దివ్యేషు వాసేష్వహో!
త్వద్భక్తోన్నతసంతతాభిమతహృత్సౌధేషు చాప్యన్వహం
సర్వార్థాన్ ప్రదదాసి భవ్యకృపయా ఽ యోధ్యాపురీనాయక!

అయోధ్యానగరప్రభూ! రఘువీరా.! హిమాచలంనుండి సేతువువరకు, తూర్పు సముద్రంనుండి పశ్చిమసముద్రంవరకు అంతటా ఉండే ఆయా దివ్యాలయాలలోను, భక్తుల ఉన్నతాలైన ఎల్లప్పుడూ నీకు ఇష్టమైన హృదయాలు అనే సౌధాలలోనూ నీవు ఎల్లప్పుడు ప్రీతితో నివసిస్తూ ఉండేవాడవై, ఆహా! భవ్యమైన కరుణతో అన్ని విధాలయిన కోరికలను అందరికీ అనుగ్రహిస్తున్నావు.

95. పంక్తిగ్రీవ మశేషతామసగుణాకారం జ్వలత్పావకైః
బాణైః సంహరసి స్మ రాఘవ! పురా త్రాతుం విదేహాత్మజామ్,
తాదృక్ త్వం మమ తామసం చ గుణ మప్యద్య ప్రభో! నాశయ.
త్రాతుం మాం తవ తేజసా ఽ సమగుణేన త్వత్పదాబ్జానతమ్.

రాఘవా! పూర్వం నీవు సమస్తమైన తమోగుణం మూర్తీభవించినట్లుగా ఉండే రావణుని జ్వలించే అగ్నిని కలిగిన నీ బాణాలతో సీతాదేవిని రక్షించడం కోసం సంహరించావు, అటువంటి నీవు, ఈనాడు, నీ పాదాలలో శరణాగతిని చేసిన నన్ను రక్షించడంకోసం నా తామసగుణాన్ని కూడా నీ తేజస్సు అనే అసమానమైన గుణంతో నశింపచేయాలి.

96. మత్తో జ్ఞాన మపోహనం స్మృతిరపి స్యాదిత్యవాదీః పురా
గీతాయాం, తదిహ త్వమేవ జనయిత్వా భక్తిభావం త్వయి,
త్వత్పాదాంబుజసేవనేఽపి చ రుచిం త్వచ్ఛేషభూతం చ మాం
స్వీకృత్యాదరతః జనేః కలయ మే రామప్రభో! సార్థతామ్.

రామప్రభూ! పూర్వం నీవు భగవద్గీతలో నీ వల్లనే జ్ఞానం, స్మృతి, మరపు కూడా వస్తుందని అన్నావు కదా. అందువల్ల నీవే నాకు నీ విషయంలో భక్తిని కలిగేటట్లు చేసి, నీ పదాంబుజాలను సేవించడంలో ఆసక్తిని కూడా కలిగించి, నీకు శేష భూతుడను అయిన నన్ను స్వీకరించి, నా జన్మకు సార్థక్యాన్ని కలిగించాలి.

97. కాకాఖ్యం త్వమసహ్యదుష్కృతికృతం తత్పాదపద్మాంతికం
ప్రాప్తం, చావశేన యః శరణ మిత్యుక్తిం చ నోవాచ తమ్,
త్వం దేవాతులపూర్ణవత్సలతయా ఽ రక్షఃపురేతి శ్రుతం
తస్మాన్మాం చరణాశ్రయం కరుణయా తే రక్ష దీనాశ్రయ!

దేవా! పూర్వం నీవు క్షమించరాని అపచారాన్ని చేసినవాడు, ఏ గతి లేక, నీ పాదసమీపాన్ని చేరినవాడు, శరణం అనే పదాన్నికూడా పలుకనేనివాడు అయిన కాకాసురుని నీవు సాటి లేని, పూర్ణమైన వాత్సల్యంతో రక్షించావు – అని విన్నాను. దీనులకు ఆశ్రయమైనవాడా! అందువల్ల నీ చరణాలను ఆశ్రయించిన నన్ను కరుణతో రక్షించు.

98. రామ! త్వం పరమాదరేణ శబరీదత్తాం సపర్యాం ప్రభో!
ప్రీత్యాంగీకృతవానితీరితకథా వాల్మీకినా విశ్రుతా,
తద్రీత్యైవ గృహం సమేత్య చ మమాతిథ్యం గృహీత్వా దరాత్
సార్థక్యం చ జనేః ప్రదేహి పరమం మే భక్తకల్పద్రుమ!.

ప్రభూ! శ్రీరామా! నీవు ఎంతో ఆదరంతో శబరి సమర్పించిన సపర్యను ప్రీతితో స్వీకరించావు –ో అని వాల్మీకి చెప్పిన కథ చాలా ప్రసిద్ధమైనది. ఆ విధంగానే, నీవు నా గృహానికి వేంచేసి, నేను ఇచ్చిన ఆతిథ్యాన్ని ఆదరంతో గ్రహించి, మా జన్మకు గొప్ప సార్థక్యాన్ని, భక్తులకు కల్పవృక్షంవంటివాడా!, కలిగించు.

99. రామ! త్వం దివి వారిధౌ చ పయసాం దివ్యస్థలేష్వేధసే
కింత్వాహు స్సుధియ స్సదా వినతహృద్వాసప్రియోఽ సీతి హి.,,
ఏవంచేద్రఘువీర! సత్వరమిహాగత్యాలయత్వేన మే
స్వాంతం స్వీకురు, మత్కృతాం చ కృపయా సార్థాం కురుష్వార్చనామ్.

శ్రీరామా! నీవు పరమపదనంలోనూ, పాలసముద్రంలోనూ, దివ్యదేశాలలోనూ వర్ధిల్లుతున్నావు. కానీ, పండితులు, నీవు భక్తుల హృదయాలలో నివసించడానికి ఎక్కువగా ఇష్టపడతావని చెబుతారుకదా. ఈ విధంగా అయినట్లయితే, నీవు వెంటనే నా హృదయాన్ని నీ నివాసస్థానంగా చేసుకొని, నేను సమర్పించే అర్చనను కృపతో సార్థకం చేయి.

100. వాల్మీకిః మహనీయభవ్యచరితే తే మంత్రరత్నోదిత
స్యార్థస్యాన్వయమాహ, తం గురువరాః సమ్యగ్వివృణ్వంతి చ,
తత్త్వామేమి రఘూత్తమ! ద్వయమనో రాకారతః సుందరం
ప్రాప్యప్రాపకబుద్ధినా, కరుణయా మాం స్వీకురుష్వాదరాత్.

రఘురామా! వాల్మీకిమహాముని చాలా గొప్పది అయిన, అందమైన నీ చరిత్ర శ్రీరామాయణంలో మంత్రరత్నం అనబడే ద్వయమంత్రంలో చెప్పబడే అర్థాన్ని సమన్వయం చేస్తూ పలికాడు. ఆ అన్వయాన్ని ఆచార్యవర్యులు చక్కగా వివరిస్తున్నారు కూడా. అందువల్ల ద్వయమంత్రాకారం కలిగినవాడవు అవడంచేత అందమైనవాడవు అయిన నిన్ను నేను ప్రాప్యంగాను, ప్రాపకంగానూ భావించి, ఆశ్రయిస్తున్నాను. నన్ను నీవు కరుణతో ఆదరంగా స్వీకరించు.

101. నాహం కర్మ కరోమి శాస్త్రవిహితం, కింత్వన్వహం శ్రద్ధయా
కుర్వే యత్ బహుధా నిషిద్ధమపి తత్ హే బాలరామప్రభో!

జ్ఞానం చాపి, న మే ఽ స్తి భక్తిరపి తే పాదారవిందద్వయే
కాచిత్, తే కరుణైవ మద్గతిరిహ స్వాభావికీ రాఘవ!

ఓ బాలరామప్రభూ! నేను శాస్త్రాలు విధించిన కర్మను దేనిని చేయడం లేదు. కానీ, ప్రతి దినం చాలా శ్రద్ధతో, ఏ కర్మ అనేక విధాలుగా నిషేధింపబడిందో, దానిని మాత్రం చేస్తూనే ఉన్నాను. నాకు జ్ఞానమా లేదు, నీ పాదారవిందాలు రెండిటిలో భక్తి అయితే కొంచెం కూడా లేదు. ఇక నీ సహజమైన కరుణ మాత్రమే నాకు గతి.

102. స్వామిన్! రాఘవ సింహ! మాదృశభవద్భక్తాభికాంక్షాం ప్రభో!
ఆదృత్యేహ పునః కిరీటధరణం కృత్వా జగత్ పాలయ,
లోకేస్మిన్ సుఖశాంతియోగకుశలాదీనాం ప్రదాతా భవన్
కుర్యాన్నో భవదీయశీతలకృపావీక్షార్ద్రదీమజ్జితాన్.

స్వామీ! రాఘవసింహా! నా వంటి భక్తుల అభిలాషను నీవు మన్నించి, మళ్లీ కిరీట ధారణను చేసి జగత్తును కాపాడాలి. లోకంలో సుఖశాంతియోగ భద్రతలను కలిగించాలి. నీ చల్లని కృపాకటాక్షాల ప్రవాహంలో మునిగినవారినిగా మమ్ములను చేయాలి.

103. సౌలభ్యాదిగుణాః సమాశ్రయణసౌకర్యప్రదా స్తే ప్రభో!
శక్తిజ్ఞానముఖా అపి శ్రితజనానాం కార్యసిద్ధిప్రదాః,
సర్వే ఽపి త్వయి బాలరామ! సతతం విభ్రాజమానా ఇతి
శ్రీమన్! త్వా మశరణ్యభవ్యశరణం సంతః శ్రయంతే ఖలు.

ఓ ప్రభూ! బాలరామా! సౌలభ్యం, సౌశీల్యం, వాత్సల్యం మొదలైన, నిన్ను ఆశ్రయించడంలో సౌకర్యాన్ని కలుగజేసే గుణాలు,

ఆ విధంగానే, శక్తి, జ్ఞానం మొదలైన, నిన్ను ఆశ్రయించినవారికి కార్యసిద్ధిని కలిగించే గుణాలు, అన్నీ కూడా, నీలో ఎల్లప్పుడూ ప్రకాశిస్తూ ఉన్నాయి – అని. ఏ శరణం లేనివానికి గొప్ప శరణమైన నిన్ను సత్పురుషులు ఆశ్రయిస్తున్నారు కదా!

104. శ్రీరామాత్ర భువి ప్రవర్తయ పునఃశ్రీరామరాజ్యం, జనాన్
సర్వానప్యవలోకయార్ద్రవిశదాలోకైఃసుధాస్యందిభిఃమా స్యాత్ కశ్చన పుత్రపౌత్రవిధురో భూత్వా శుచా పీడితఃమా స్యా చ్చామయచోరవహ్నిజనితేతిక్లేశసంపీడితః.

శ్రీరామా! నీవు మళ్లీ తిరిగి ఈ భూలోకంలో శ్రీరామరాజ్యం ప్రవర్తించేటట్లు చేయాలి. అందరినీ నీవు అమృతం చిందించే నీ చల్లని చూపులతో చూడాలి. ఎవరు కూడా పుత్రులను, పౌత్రులను పోగొట్టుకున్న దుఃఖంతో బాధపడకూడదు ఎవరు కూడా రోగంతో బాధపడకూడదు. దొంగల భయం, అగ్ని భయం మొదలైన ఈతిబాధల వల్ల బాధపడకూడదు.

105. దివ్యప్రాభవ! మామకీనహృదిహాయోధ్యా పురీ స్యాత్ సదా
తే, కేనాపి కదాపి చాభయపదే నాల్పం భయం సంభవేత్,
తస్మాదాదరపూర్వకం హృద మిమాం కృత్వా త్వదీయాం పురీం
తత్రేష్టావిహృతిం కురుష్వ సతతం శ్రీబాలరామ! ప్రభో!

దివ్యమైన వైభవాన్ని కలిగిన ఓ బాలరామా! ప్రభూ! నా హృదయం నీకు సదా అయోధ్యాపురం కాగలదు. అక్కడ నీకు ఎవరి

వల్ల, ఏ సమయంలోను, ఎటువంటి ఆపద కలుగబోదు. అందువల్ల నీవు దానిని నివాసంగా చేసుకుని, అక్కడ నీవు ఇష్టం వచ్చినట్లుగా ఎల్లప్పుడూ విహరించు.

106. చిత్రం రాఘవ దృశ్యతే కలియుగే త్రేతా ధరణ్యాం పునః
త్వద్బాలాకృతిదర్శనానుభవతః సర్వానుభావ్యా హి సా,
సంకల్పా న్న భవేత్తవేహ కిమహో! సర్వం సుసాధం నను!
శ్రీమన్! కార్తయుగాత్మకం సృజ పునః సర్వత్ర ధర్మం ప్రభో!.

శ్రీరామా! ఎంత విచిత్రం! కలియుగంలో, ఈ భూమిలో, మళ్లీ త్రేతాయుగం కనిపిస్తున్నది. నీ బాలరూపదర్శనానుభవం వల్ల ఈ విషయం అందరికీ అనుభవయోగ్యం అవుతున్నది. నీ సంకల్పానికి సాధ్యం కానిది ఏమున్నది? ఆహా! అంతా సుసాధ్యమే కదా. శ్రీమన్! కృతయుగానికి సంబంధించిన ధర్మాన్ని మళ్లీ నీవు అంతటా నెలకొల్పాలి.

107. జ్ఞానైశ్వర్యబలాదిషడ్గుణవరైః పూర్ణో ఽ సి, కారుణ్యతో
విఖ్యాతో ఽ సి చ, వత్సలత్వసుగుణక్షాంత్యాదివిభ్రాజితః,
శేషిత్వేన చ సంస్తుతశ్చ, శరణార్థివ్రాతరక్షాపరః
తస్మాత్! రాఘవ! కో ఽ వరోధ ఇహ తే సంరక్షణే మాం?, వద!

రాఘవా! జ్ఞానం, ఐశ్వర్యం, బలం మొదలైన ఆరు గొప్ప గుణాలతో నీవు పూర్ణుడవై ఉన్నావు. కరుణ అనే గుణంతో పూర్ణుడవై ఉన్నావు. వాత్సల్యం అనే సుగుణంచేత, ఓర్పు మొదలైన

గుణాలచేత ప్రకాశించేవాడవై ఉన్నావు. శేషివిగా నీవు స్తుతింపబడుతున్నావు. నిన్ను శరణకోరి వచ్చిన జనసమూహాన్ని రక్షించడం అనే కార్యాన్ని ప్రధానంగా కలిగినవాడవై ఉన్నావు. అందువల్ల, నన్ను నీవు రక్షించడంలో ఏమి అడ్డో చెప్పు.

108. ఇత్థం శ్రీబాలరామప్రభు మమితరుచిం తత్ప్రతిష్ఠానకాలే
తత్సౌగుణ్యం ప్రవక్తుం పరిమితమతినా సింగరార్యాభిధేన,
దాసేనోక్తై యదష్టోత్తరశతకమితైః వారిజం పత్రరూపైః
శ్లోకైర్జాతం, తదేత త్తదమలపదయో ర్భవ్యతే భక్తిపూర్వమ్.

ఈ విధంగా, అంతు లేని కాంతిని కలిగిన శ్రీబాలరామప్రభువు అర్చామూర్తి ప్రతిష్ఠాసమయంలో, ఆ స్వామి సద్గుణసమూహాన్ని ఉద్దేశించి కీర్తించడంకోసం పరిమితమైన బుద్ధిని కలిగిన శింగరాచార్యుడు అనే పేరును కలిగిన దాసునిచే విన్నపించబడిన, 108 అనే సంఖ్యతో పరిమితమైన, శ్లోకరూపాలలో ఉండే ముక్తకాలతో ఒక ముత్యాలమాలవలె కూర్చబడిన ఈ స్తుతి, పండితుల కంఠంలో ఎల్లప్పుడూ ప్రకాశించాలి.

శింగరార్యవరాకేన విహితాం వాక్సుమార్చనామ్,
బాలరామప్రభు రిమాం గృహ్ణీయాద్భక్తవత్సలః.

శింగరాచార్యులనే పేరు కలిగిన, అల్పుడనైన నాచేత సమర్పింపబడిన, వాక్కులనే పూలతో చేయబడిన ఈ అర్చనను భక్తవత్సలుడైన బాలరామప్రభువు స్వీకరించుగాక.

శ్రీమదయోధ్యాపురీశ శ్రీబాలరామస్తుతి సంపూర్ణం

★★★★★★

శ్రీబాలరామస్తవః

శ్లోక అకారాది

"అద్యాస్మిన్ రఘునాయకస్య"–12.
"అర్చారూపిణ మాదిశేష" – 45.
"ఆనీహారగిరీంద్రసేతువర" – 94.
"ఆశా యా మహతీహ" – 9.
"ఇత్థంశ్రీబాలరామప్రభు"–108.
"ఉద్యద్భానునిభం" – 28.
"ఏవం చేత్త్వం" – 7.
"ఓంకార స్తు ధను" – 49.
"కప్యాసం పుండరీకం" – 47.
"కాంతిః నేత్రసరోరుహ" – 19.
"కాంతిః శ్రీబాలరామ" – 34.
"కాకాఖ్యం" – 97.
"కారుణ్యం తే" – 59.
"కిం తే స్థాన" – 41.
"కేచిత్ త్వాంకథయంతి"–79.
"కోదండం సవ్యహస్తే" – 64.
"కోదండేషువరాభిభూషి"–9.
"కౌసల్యా శుభమంగళం" – 91.
"గాయత్రీప్రతిపాద్య" – 37.
"గోష్యాం త్వం విదుషాం" – 87.
"చంద్రాస్యం సువిశాల" – 31.
"చక్షు స్తత్ సఫలం" – 55.
"చిత్రం రాఘవ" – 106.
"జ్ఞానైశ్వర్య" – 107.
"తన్మార్గం బహుధా" – 61.
"త్రేతాయాం రఘునాయకస్య" –10.
"త్వం త్వాచార్యవచో" – 90.
"త్వత్కాయే నీలకాంతిః" – 60.
"త్వత్పాదార్పిత" – 39.
"త్వత్సన్నిధ్యసమాగతా" – 71.
"త్వత్సౌగుణ్య" – 67.
"త్వద్బాహుద్వయసంశ్రితా" – 32.
"త్వద్భవ్యారుణపాద" – 74.
"త్వద్భాస్వన్మకుట" – 56.
"త్వద్వక్త్రాబ్జసముత్థితా" – 54.
"త్వన్మందస్మిత" – 35.
"దివ్యప్రాభవ" – 105.
"దీపాళీ ప్రమదాకృతిః" – 25.
"దేవ! త్వం సూర్యనారాయణ" – 51.
"దోషో తస్య భవేదితి" – 89.
"ధర్మో యత్ర" – 20.
"ధీరా స్తస్య విదంతి" – 66.
"నాహం కర్మ కరోమి" – 101.
"పంక్తిగ్రీవ మశేష" – 95.
"పద్మం యద్విజితం" – 38.
"పాదాంగుష్ఠ" – 84.

"బ్రహ్మా వేద చతుష్టయస్య" – 13.
"భక్తాగ్రేసరరామదాస" – 46.
"భక్తానుగ్రహకాంక్షయా" – 88.
"భావో గచ్ఛతి" – 63.
"భాస్వన్మౌలివిరాజితం" – 30.
"మత్తో జ్ఞాన మపోహనం" – 96.
"మాధుర్యం రామనామ్నః" – 17.
"మౌళిః స్వర్ణమయీ" – 48.
"యద్రూపం విజితేంద్రియానపి" – 53.
"యద్వన్మారుతి" – 93.
"యద్వస్తూని" – 36.
"యన్నామస్మరణాత్" – 4.
"యా వంగుష్ఠ" – 50.
"యాఽ ద్య ప్రాణప్రతిష్ఠా" – 14., 15.
"యే సంసార" – 81.
"యౌ పాదౌ జయతః" – 83.
"యౌ పాదౌ" – 82.
"రామ! త్వం దివి" – 99.
"రామ! త్వం న హి" – 78.
"రామ! త్వం పరమాదరేణ" – 98.
"రామ! త్వం పితృవాక్య" – 77.
"రామ! త్వం సత్యకామో" – 75.
"రామ! త్వద్వదనే" – 57.
"రామో రామ" – 76.
"రామో రామాలయః" – 2.
"రూపం యత్" – 5.
"రూపౌదార్యగుణైః" – 23.
"లోకే తామసభంజనాచ్చ" – 33.
"వాల్మీకిః మహనీయ" – 100.
"వాల్మీకేః హృది" – 42.
"వేదాంగ! స్వం న వేదే" – 72.
"వేదాహం పురుషం" – 68.
"శక్తిః శేషో" – 6.
"శత్రోః ప్రఖ్యాతవీర్యం" – 8.
"శోభా త్వద్దివ్యదేహే" – 73.
"శ్రీమద్బాలరఘూత్తమాకృతివరే" – 26.
"శ్రీమన్! రాఘవ! బాలరూప" – 27.
"శ్రీమాన్ నారద" – 62.
"శ్రీరామః సకలాగమార్థ" – 43.
"శ్రీరామాత్ర భువి" – 104.
"శ్రీరామామితకిల్బిషా" – 86.
"శ్రీరామాలమహో" – 85.
"స శ్రేయానిహ" – 65.
"సందృష్టే త్వయి" – 70.
"సత్యం జ్ఞాన మనంత" – 69.
"సత్యోక్తే" – 1.
"సర్వం రామమయం" – 21.
"సర్వే భూతలవాసినః" – 24.

"సర్వేషామపి" – 22.
"సా ఽ యోధ్యా రఘురామ" – 11.
"సా ఽ యోధ్యాఖ్యపురీ" – 3.
"సా2యోధ్యా భువి యా" – 80.
"సాకేతే సరయూః" – 58.
"సాక్షాన్నారాయణ స్త్వం" – 40.
"సూరీంద్రః కులశేఖరః" – 44.
"సౌందర్యం కిము" – 16.
"సౌందర్యాయ నమో" – 92.
"సౌలభ్యాదిగుణాః" – 103.
"సౌశీల్యం శరణాగతా" – 18.
"స్మేరేణామృతసార" – 52.
"స్వామిన్! రాఘవ సింహ" – 102.